



epaper. aksharakalam. com

# అక్షరకలం

తెలుగు దినపత్రిక

aksharakalam@gmail.com




సంపుటి : 19 సంచిక : 96 | 23-06-2026 మంగళవారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ | Published from Nalgonda, circulated throughout Telangana state | పేజీలు : 8 వెల : రూ.1.00

# ఆదిలాబాద్ ఎయిర్‌పోర్టుకు పూర్తి సహకారం

## దేవరకద్ర డిఆర్ఎస్ ప్రాజెక్ట్ సత్వరం చేపట్టాలి

## కేంద్రమంత్రి రాజ్‌నాథ్‌తో సిఎం రేవంత్ భేటీ

## రక్షణ భూములు కేటాయించినందుకు కృతజ్ఞతలు

2 లో..



ఆదిలాబాద్ ఎయిర్‌పోర్టు నిర్మాణానికి రాష్ట్రం అన్ని విధాలా సహకారం అందిస్తుందని సిఎం రేంవత్ రెడ్డి స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తోన్న ప్రాజెక్టుల్లో ఒకటైన ఆదిలాబాద్ ఎయిర్‌పోర్ట్ అభివృద్ధికి సంబంధించి తమ ప్రభుత్వం భూ సేకరణ, యుటిలిటీస్ బదలాయింపు వంటి అంశాల్లో పూర్తి సహకారం అందిస్తామని కేంద్రమంత్రికి రేవంత్‌రెడ్డి తెలిపారు. కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఢిల్లీలో సోమవారం సమావేశం అయ్యారు. ఈ భేటీలో ఇరువురు నేతలు పలు కీలక అంశాలపై చర్చించారు.

గాంధీ సరోవర్ ప్రాజెక్టుకు రక్షణ శాఖ భూములు బదలాయించినందుకు రాజ్‌నాథ్ సింగ్‌కు.. సీఎం కృతజ్ఞతలు తెలిపారు. దేశ సమగ్రత, రక్షణకు సంబంధించిన అంశం కావడంతో రాష్ట్ర ప్రభుత్వం తరఫున అన్నివిధాలా సహాయ, సహకారాలు అందిస్తామని కేంద్రమంత్రికి స్పష్టం చేశారు సీఎం. ఆదిలాబాద్‌లో రానున్న భారతీయ వాయుసేన ఎయిర్‌పోర్ట్‌ను భారీగా విస్తరిస్తున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం తరఫున అన్నివిధాలా సహకరిస్తామని వివరించారు.



# నటుడు చిరంజీవితో బిజెపి అధ్యక్షుడు రామ్ భేటీ

తెలుగు రాష్ట్రాల రాజకీయాల్లో ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. టాలీవుడ్ మెగాస్టార్ చిరంజీవిని భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ భేటీకి సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో రాజకీయ, సినీ వర్గాల్లో విస్తృత చర్చకు దారితీసింది.

2

# అమెరికాలో మరో తెలుగు విద్యార్థి మృతి

హైదరాబాద్,

:ఉన్నత విద్య కోసం అమెరికాకు వెళ్లిన మరో తెలుగు విద్యార్థి అనూహ్యంగా ప్రాణాలు కోల్పోయాడు. తెలంగాణకు చెందిన 26 ఏళ్ల అరుణ్ సాయి రెడ్డి బొ÷-లలెందుల అనారోగ్యంతో ఇటీవల మృతిచెందాడు. అరుణ్ స్వస్థలం మహబూబ్‌నగర్. ప్రస్తుతం ఫ్లోరిడాలోని టెంపాలో నివసిస్తోన్న అతడు.. స్టెమ్ ఓపీటీలో ఉన్నాడు. ఫుల్ టైమ్ ఉద్యోగం కోసం ప్రయత్నాలు చేస్తోన్న అరుణ్.. జూన్ 19న ఉన్నట్టుండి అనారోగ్యానికి గురయ్యాడు. ఆసుపత్రికి తరలించినప్పటికీ ఫలితం లేకపోయింది. చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయాడు. మృతదేహాన్ని స్వదేశానికి తరలించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి.

# సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటన

**నాంపల్లి కోర్టుకు హాజరుకాని అల్లు అర్జున్**

**షూటింగ్‌ల కారణంగా రాలేకపోయారని వివరణ**

**విచారణ జూలై 6కు వాయిదా వేసిన కోర్టు**

హైదరాబాద్,

హైదరాబాద్‌లో సంచలనం సృష్టించిన సంధ్యా థియేటర్ తొక్కిసలాట ఘటనకు సంబంధించిన కేసుపై నాంపల్లి కోర్టులో సోమవారం విచారణ జరిగింది. ఈ కేసులో నిందితులుగా పేర్కొన్న పలువురు కోర్టు ముందు హాజరుకాగా, సినీ నటుడు అల్లు అర్జున్ వ్యక్తిగత కారణాలతో హాజరు కాలేకపోయారని ఆయన తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. సంధ్య థియేటర్ కేసులో నాంపల్లి కోర్టుకు సినీనటుడు అల్లు అర్జున్ హాజరు కాలేదు. షూటింగ్ వల్ల వ్యక్తిగత హాజరు నుంచి మినహాయింపు ఇవ్వాలని ఆయన కోరినట్లు సమాచారం. ఈ కేసుకు సంబంధించి ఇవాళ కోర్టుకు హాజరుకావాలని 19 మంది నిందితులకు ఇటీవల నాంపల్లి కోర్టు ఆదేశాలు జారీ చేసింది.





2

# భూమి గురించి అడిగితే ఎస్‌బిఐపై పగబట్టారు

## రాయదుర్గం భూమల వేలంపై హరీష్ రావు ఫైర్

హైదరాబాద్‌లో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు అప్పటి ప్రభుత్వం ఎకరం భూమిచ్చిందని, అయితే...రేవంత్ రెడ్డి బ్యాంక్‌కు ఇచ్చిన భూమిని అమ్మేసిండని మాజీ మంత్రి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు మండిపడ్డారు. అంతేగాకుండా ఇప్పుడు ఎస్‌బిఐ మీద పగపట్టిండని మండిపడ్డారు. అచ్చంపేట బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో హరీశ్ రావు మాట్లాడుతూ.. ఎస్‌బీఐకి ఇచ్చిన భూమిని వేలానికి ఇచ్చిండు.. భూమిని అమ్మేసిండు. అమ్మేస్తే స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కోర్టుకు వెళ్లింది. మాకు ఎకరం భూమి ఇచ్చిర్రు. ఇది కూడా ఉచితంగా ఏం ఇయ్యలేదు.

# ఓట్, సీట్ చోరీలో బిజెపి నిమగ్నం

## సర్ ప్రక్రియ ఓట్ల తొలగింపుకే ప్రాధాన్యం

## ఎన్నికలు ఎప్పుడు జరిగినా కాంగ్రెస్‌కు వంద ఖాయం

## బూత్ లెవెల్ ఏజంట్ల శిక్షణలో టీపీసీసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్



సర్ పేరిట దేశంలో ప్రజాస్వామ్యంపై దాడి జరుగుతోందని.. గతంలో ఇలాంటి పరిస్థితి ఎప్పుడూ లేదని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ వ్యాఖ్యానించారు. హనుమకొండలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ బూత్ లెవెల్ ఏజంట్ల శిక్షణా కార్యక్రమంలో టీపీసీసీ అధ్యక్షుడు పాల్గొని ప్రసంగించారు. నాడు ఓటును జోడించే కార్యక్రమం జరిగితే.. నేడు ఓటును తొలగించే కార్యక్రమం జరుగుతోందని ఆరోపించారు. బెంగాల్‌లో ఓట్ చోరీ చేసి అడ్డదారిన బీజేపీ గెలిచిందని దుయ్యబట్టారు. ఓట్లేకాదని.. మీనాక్షి నటరాజన్ రాజ్యసభ సీటును కూడా దొంగిలించారని విమర్శించారు. ఇక దేశంలో ప్రజాస్వామ్యం, రాజ్యాంగం ఎక్కడుందని ప్రశ్నించారు. ఓట్ల చోరీయే కాకుండా సీట్ల చోరీకి కూడా భాజపా పాల్పడుతోందని మహేశ్‌కుమార్ గౌడ్ విమర్శించారు.

వార్త 2లో

# చిట్టినాయుడిని వదిలిపెట్టే ప్రసక్తి లేదు

## ఇబ్బంది పెట్టిన ప్రతీ ఒక్కరికీ సమాధానం ఇస్తా

## వర్ధన్నపేట కార్యకర్తల భేటీలో కెటిఆర్ ఘాటు హెచ్చరిక


వచ్చే ఐదేళ్లు ఎవ్వరినీ మరచిపోమని, సిఎం చిట్టి నాయుడును అస్సలు వదిలిపెట్టమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హెచ్చరించారు. వర్ధన్నపేట నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొన్నారు. వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేశ్‌తోపాటు నియోజకవర్గానికి చెందిన నేతలు, పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. వచ్చే ఐదేళ్లు ఏదీ మర్చిపోము.



వార్త 2లో

# భువనగిరి కోటకు పూర్వ వైభవం

2



# ఖతార్ గ్యాస్ క్షేత్రంలో భారీ పేలుడు

2



# ఆదిలాబాద్ ఎయిర్‌పోర్టుకు పూర్తి సహకారం

### దేవరకద్ర డిఆర్ఎస్ ప్రాజెక్ట్ సత్వరం చేపట్టాలి
### కేంద్రమంత్రి రాజ్‌నాథ్‌తో సిఎం రేవంత్ భేటీ
### రక్షణ భూములు కేటాయించినందుకు కృతజ్ఞతలు

**న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి**

ఆదిలాబాద్ ఎయిర్‌పోర్టు నిర్మాణానికి రాష్ట్రం అన్ని విధాలా సహకారం అందిస్తుందని సిఎం రేంవత్ రెడ్డి స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యమిస్తోన్న ప్రాజెక్టుల్లో ఒకటైన ఆదిలాబాద్ ఎయిర్‌పోర్ట్ అభివృద్ధికి సంబంధించి తమ ప్రభుత్వం భూ సేకరణ, యుటిలిటీస్ బదలాయింపు వంటి అంశాల్లో పూర్తి సహకారం అందిస్తామని కేంద్రమంత్రికి రేవంత్‌రెడ్డి తెలిపారు. కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఢిల్లీలో సోమవారం సమావేశం అయ్యారు. ఈ భేటీలో ఇరువురు నేతలు పలు కీలక అంశాలపై చర్చించారు. గాంధీ సరోవర్ ప్రాజెక్టుకు రక్షణ శాఖ భూములు బదలాయించినందుకు రాజ్‌నాథ్ సింగ్‌కు.. సీఎం కృతజ్ఞతలు తెలిపారు. దేశ



సమగ్రత, రక్షణకు సంబంధించిన అంశం కావడంతో రాష్ట్ర ప్రభుత్వం తరపున అన్నివిధాలా సహాయ, సహకారాలు అందిస్తామని కేంద్రమంత్రికి స్పష్టం చేశారు సీఎం. ఆదిలాబాద్‌లో రానున్న భారతీయ వాయుసేన ఎయిర్‌పోర్ట్‌ను భారీగా విస్తరిస్తున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం తరపున అన్నివిధాలా సహకరిస్తామని వివరించారు. భారత వాయుసేన టెర్మినల్‌తో పాటు ప్రయాణికుల సౌకర్యార్థం నిర్మించనున్న పౌర విమానయాన శాఖకు చెందిన టెర్మినల్ బిల్డింగ్‌తో పాటుగా కార్గో, ఎమ్ఆర్‌వో , హ్యాంగర్ సౌకర్యాలను పెద్దఎత్తున ఏర్పాటు చేసేలా సహకరించాలని ముఖ్యమంత్రి కోరారు. ఇటీవల పశ్చిమాసియాలో చోటుచేసుకున్న పరిణామాల నేపథ్యంలో ప్రపంచ ప్రసిద్ధిగాంచిన ఎయిర్‌లైన్స్ తమ హ్యాంగర్స్‌ను ఏర్పాటు చేసుకోవడానికి అత్యంత అనుకూలమైన ఆదిలాబాద్ ఎయిర్‌పోర్ట్‌ను ఆ దిశగా అభివృద్ధి చేయాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ రాష్ట్రంలోని మహబూబ్‌నగర్ జిల్లా దేవరకద్ర సమీపంలో డీఆర్డీవో/డీఆర్‌డీఎల్ ఎంచుకున్న ప్రదేశంలో వారికి సంబంధించిన కీలకమైన ప్రాజెక్ట్‌ను త్వరగా మంజూరు చేయాలని కేంద్రమంత్రికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. హస్తిన పర్యటనలో ఉన్న సీఎం రేవంత్‌రెడ్డి రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో భేటీ అయ్యారు. దాదాపు 20 నిమిషాల పాటు వివిధ అంశాలపై చర్చించారు. గాంధీ సరోవర్ ప్రాజెక్టుకు రక్షణభూములు బదలాయించినందుకు రేవంత్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. దేశ సమగ్రత, రక్షణకు సంబంధించిన అంశమైనందువల్ల ఆదిలాబాద్‌లో వాయుసేన విమానాశ్రయానికి సహకరిస్తామన్నారు.

## భూమి గురించి అడిగితే ఎస్‌బిఐపై పగబట్టారు

### రాయదుర్గం భూమల వేలంపై హరీష్ రావు ఫైర్



**మహబూబ్‌నగర్, అక్షరకలం ప్రతినిధి**

హైదరాబాద్‌లో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు అప్పటి ప్రభుత్వం ఎకరం భూమిచ్చిందని, అయితే...రేవంత్ రెడ్డి బ్యాంక్‌కు ఇచ్చిన భూమిని అమ్మేసిందని మాజీ మంత్రి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు మండిపడ్డారు. అంతేగాకుండా ఇప్పుడు ఎస్‌బిఐ మీద పగపట్టిందని మండిపడ్డారు. అచ్చంపేట బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో హరీశ్ రావు మాట్లాడుతూ.. ఎస్‌బీఐకి ఇచ్చిన భూమిని వేలానికి ఇచ్చిండు.. భూమిని అమ్మేసిండు. అమ్మేస్తే స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కోర్టుకు వెళ్లింది. మాకు ఎకరం భూమి ఇచ్చిర్రు. ఇది కూడా ఉచితంగా ఏం ఇయ్యలేదు. మేము దాదాపు రూ.20 కోట్లు పెట్టి ఈ భూమి కొనుక్కున్నమని.. ఈ భూమి మా పొజిషన్‌లో ఉన్నది. పైసల్ పెట్టి కొన్న మా భూమి రేవంత్ రెడ్డి ఎట్లా అమ్ముకున్నడు.. అని హైకోర్టుకు పోయారన్నారు.కోర్టు వాళ్లు పైసలు పెట్టి కొన్నది నిజమే కదా ఈ అమ్మకం తప్పు అని స్టే ఇచ్చింది. ఖతం రేవంత్ రెడ్డి ఎస్‌బీఐ మీద పగపట్టిండు. ఎస్‌బీఐని నిషేధిస్తాం. ఎస్‌బీఐలో ఉండే ఫిక్స్‌డ్ డిపాజిట్లు బయటకు తీసేస్తాం. ఎస్‌బీఐకి రాష్ట్ర ప్రభుత్వానికి ఉండే ఖాతాలన్ని తీసేస్తా.. అని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాను కూడా బ్లాక్ మెయిల్ చేస్తుండు.. రేవంత్ రెడ్డి తీరు ఎవరన్నా ప్రశ్నిస్తే పగబడ్తమన్నట్టు ఉంది. ఇవాళ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియానే నిషేధిస్తా అంటున్నడు.. రేపు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వరల్డ్ బ్యాంక్ కూడా నీ మాట వినలేదనుకో దాన్ని కూడా నిషేధిస్తా అంటాడు అని ఎద్దేవా చేశారు. రాష్ట్ర ప్రభుత్వ కార్యకలాపాలు నిర్వహించేందుకు ఒక ఒక బ్యాంక్ అయితే కావాలి కదా.. ఎవరు నీకు వ్యతిరేకంగా మాట్లాడితే ఆ బ్యాంక్‌నే నిషేధిస్తా అంటే మరి ఏం చేస్తడు.. నాకో డౌటు..కొత్తగా కొండల్ రెడ్డి బ్యాంక్ అని పెడ్తడో ఏమో.. పెట్టినా పెడ్తడు మస్త్ జమ అయినయ్ పైసలు. రేపు ఎనుముల కొండల్ రెడ్డి బ్యాంక్ అని పెట్టినా పెడ్తరన్నారు హరీశ్ రావు ఎద్దేవా చేశారు.

## నటుడు చిరంజీవితో బిజెపి అధ్యక్షుడు రామ్ భేటీ

### మోదీ 12 పాలనపై పుస్తకాలు అందచేత



**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**

తెలుగు రాష్ట్రాల రాజకీయాల్లో ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. టాలీవుడ్ మెగాస్టార్ చిరంజీవిని భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ భేటీకి సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో రాజకీయ, సినీ వర్గాల్లో విస్తృత చర్చకు దారితీసింది. గత కొన్నేళ్లుగా ప్రత్యక్ష రాజకీయాలకు పూర్తిగా దూరంగా ఉంటూ సినిమాలపైనే దృష్టి సారించిన చిరంజీవిని బీజేపీ కీలక నేత కలవడం వెనుక అసలు ఉద్దేశం ఏమిటనే అంశంపై పలు ఊహాగానాలు వ్యక్తమవుతున్నాయి. బీజేపీ వర్గాల సమాచారం ప్రకారం.. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం 12 ఏళ్ల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా దేశవ్యాప్తంగా 'మహాజన్ సంపర్క్ అభియాన్' కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. ఈ కార్యక్రమం ద్వారా కేంద్ర ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు, ఆర్థిక సంస్కరణలను వివిధ రంగాల ప్రముఖులకు వివరించే ప్రయత్నం జరుగుతోంది. అందులో భాగంగానే రామచందర్ రావు చిరంజీవిని కలిసి మోదీ ప్రభుత్వ పనితీరుకు సంబంధించిన ప్రత్యేక పుస్తకాలు, ప్రచార పత్రాలను అందజేసినట్లు తెలుస్తోంది. ఈ సందర్భంగా దేశ అభివృద్ధి, ఆర్థిక ప్రగతి, సామాజిక రంగాల్లో జరిగిన మార్పులపై ఇద్దరి మధ్య చర్చ జరిగినట్లు సమాచారం. అధికారికంగా ఇది మర్యాదపూర్వక భేటీగా చెబుతున్నప్పటికీ, రాజకీయ వర్గాల్లో మాత్రం పలు విశ్లేషణలు కొనసాగుతున్నాయి. గతంలో ప్రజారాజ్యం పార్టీని స్థాపించి రాజకీయాల్లో కీలక పాత్ర పోషించిన చిరంజీవి, అనంతరం ఆ పార్టీని కాంగ్రెస్‌లో విలీనం చేసి కేంద్ర మంత్రిగా పనిచేశారు. ఆ తర్వాత రాజకీయాలకు దూరంగా ఉంటూ సినిమాల్లో బిజీ అయిన ఆయన మళ్లీ యాక్టివ్ పాలిటిక్స్‌లోకి వస్తారా? అనే ప్రశ్న మరోసారి తెరపైకి వచ్చింది. ముఖ్యంగా బీజేపీతో ఆయన సాన్నిహిత్యం పెరుగుతుందా అనే అంశంపై కూడా చర్చ జరుగుతోంది. చిరంజీవి తమ్ముడు, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ప్రస్తుతం ఎన్డీయే కూటమిలో కీలక భాగస్వామిగా కొనసాగుతున్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో డిప్యూటీ సీఎంగా బాధ్యతలు నిర్వహిస్తున్న పవన్ కళ్యాణ్‌కు బీజేపీతో సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో చిరంజీవి-బీజేపీ భేటీకి మరింత ప్రాధాన్యం ఏర్పడింది. అయితే ఈ సమావేశం కేవలం మర్యాదపూర్వకంగానే జరిగిందా? లేక భవిష్యత్ రాజకీయ సమీకరణాలకు సంకేతమా? అన్నది ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది.

## చిట్టినాయుడిని వదిలిపెట్టే ప్రసక్తి లేదు

### ఇబ్బంది పెట్టిన ప్రతీ ఒక్కరికీ సమాధానం ఇస్తా
### వర్దన్నపేట కార్యకర్తల భేటీలో కెటిఆర్ ఘాటు హెచ్చరిక

**వరంగల్,**

వచ్చే ఐదేళ్లు ఎవ్వరినీ మరచిపోమని, సిఎం చిట్టి నాయుడును అస్సలు వదిలిపెట్టమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హెచ్చరించారు. వర్ధన్నపేట నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొన్నారు. వర్దన్నపేట మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేశ్‌తోపాటు నియోజకవర్గానికి చెందిన నేతలు, పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. వచ్చే ఐదేళ్లు ఏదీ మర్చిపోము. మనల్ని ఇబ్బంది పెట్టినోడిని మర్చిపోం.. మనమీద కేసులు పెట్టినోడిని మరిచిపోం. మనతో నిలబడినోళ్లను కూడా మరిచిపోమన్నారు. తప్పకుండా చెప్తున్నా.. నేను కేసీఆర్ సారంతా మంచోన్నైతే కాదు. వచ్చే ఐదేళ్లు చిట్టినాయుడుకు ఆయన బృందానికి సినిమా చూపెట్టే బాధ్యత నాది.. పక్కా విడిచిపెట్ట. రిటైరైనా పారిపోయినా సప్తసముద్రాల అవతల దాక్కున్నా.. ఎవడెవడైతే మా కార్యకర్తలను సతాయించిండో ఒక్కొక్కడిని వెతికి తెచ్చి మీ ముందట నిలబెట్టే బాధ్యత నాది.. వదిలిపెట్టే సమస్యే లేదన్నారు. ఇది నేనేం ఊరికే చెప్పడం లేదు.. గుర్తు పెట్టుకోండి. కానీ రమేశన్న (ఆరూరి రమేశ్) వీడు మంచోడేనే అన్నా అని మళ్లా వారిని తీసుకొని రావొద్దని కేటీఆర్ సూచించారు.

# ఓట్, సీట్ చోరీలో బిజెపి నిమగ్నం

### సర్ ప్రక్రియ ఓట్ల తొలగింపుకే ప్రాధాన్యం
### ఎన్నికలు ఎప్పుడు జరిగినా కాంగ్రెస్‌కు వంద ఖాయం
### బూత్ లెవెల్ ఏజంట్ల శిక్షణలో టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్

**హనుమకొండ, అక్షరకలం ప్రతినిధి**

సర్ పేరిట దేశంలో ప్రజాస్వామ్యంపై దాడి జరుగుతోందని.. గతంలో ఇలాంటి పరిస్థితి ఎప్పుడూ లేదని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ వ్యాఖ్యానించారు. హనుమకొండలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ బూత్ లెవెల్ ఏజంట్ల శిక్షణా కార్యక్రమంలో టీపీసీసీ అధ్యక్షుడు పాల్గొని ప్రసంగించారు. నాడు ఓటును జోడించే కార్యక్రమం జరిగితే.. నేడు ఓటును తొలగించే కార్యక్రమం జరుగుతోందని ఆరోపించారు. బెంగాల్‌లో ఓట్ చోరీ చేసి అడ్డదారిన బీజేపీ గెలిచిందని దుయ్యబట్టారు. ఓట్లేకాదని.. మీనాక్షి నటరాజన్ రాజ్యసభ సీటును కూడా దొంగిలించారని విమర్శించారు. ఇక దేశంలో ప్రజాస్వామ్యం, రాజ్యాంగం ఎక్కడుందని ప్రశ్నించారు. ఓట్ల చోరీయే కాకుండా సీట్ల చోరీకి కూడా భాజపా పాల్పడుతోందని మహేశ్‌కుమార్ గౌడ్ విమర్శించారు. తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్ రాజ్యసభ నామినేషన్‌ను కావాలనే తిరస్కరించారని ఆరోపించారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో ఎస్ఐఆర్‌పై నిర్వహించిన బూత్ లెవల్ ఏజెంట్ల శిక్షణ కార్యక్రమంలో మీనాక్షి నటరాజన్‌తో కలిసి మహేశ్‌కుమార్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పాలనలో పదేళ్లపాటు దోపిడీ చేసి ఇప్పుడు కేటీఆర్ అసత్యాలు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ దోపిడీని ప్రజలు మరిచిపోయారనే భ్రమలో కేటీఆర్ ఉన్నారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి, సంక్షేమం జోడెద్దుల్లా ఉన్నాయన్నారు. రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు ఎప్పుడు జరిగినా కాంగ్రెస్ పార్టీ వంద సీట్లు గెలవడం ఖాయమని మహేశ్ కుమార్‌గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రి అమిత్ షా సొంత ఎజెండాతో ముందుకెళు‌న్నారని.. అందుకే వాస్తవాలు చెప్పేందుకు ఇక్కడికి వచ్చామని మహేశ్ తెలిపారు. కేటీఆర్ ఏ ముఖం పెట్టుకుని తిరుగుతున్నారని నిలదీశారు. పదేళ్లలో జరిగిన దోపిడీ, అవినీతి, అక్రమాలు మర్చిపోయారా అని ప్రశ్నించారు. ఆస్తుల కోసం చెల్లిని గెంటేసిన కేటీఆర్ ఇక ప్రజలకు ఏం న్యాయం చేస్తారన్నారు. మీనాక్షి నటరాజన్ రాజ్యసభ సీటు విషయంలో బీఆర్ఎస్ తీరు బీజేపీకి బలం చేకూర్చేలా ఉందని వ్యాఖ్యానించారు. పార్టీ కోసం కష్టపడిన వారిని గుర్తిస్తున్నామని.. కాస్త ఆలస్యం కావడంలో తమ తప్పిదం ఉందన్నారు. తప్పకుండా అందరికీ న్యాయం చేస్తామని స్పష్టం చేశారు. వచ్చే ఎన్నికల్లో 100 సీట్లు గెలుస్తామని మహేశ్ కుమార్ గౌడ్ ధీమా వ్యక్తం చేశారు.

# భక్తజన సంద్రం.. రేణుక ఎల్లమ్మ క్షేత్రం

### నేటి నుంచే అమ్మవారి వార్షిక బ్రహ్మోత్సవాల వైభవం
### రేపు ఉదయం 10:30కు జగన్మాత కల్యాణ మహోత్సవం
### ప్రభుత్వం తరపున పట్టువస్త్రాలు సమర్పించనున్న మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి
### ఎటుచూసినా విద్యుత్ దీపాల కాంతులు
### 20 వేల మంది భక్తుల కోసం బ్రహ్మాండమైన ఏర్పాట్లు

**ఉమ్మడి నల్లగొండ బ్యూరో అక్షరకలం**





ఆధ్యాత్మికత వెల్లివిరిసే వేళ.. భక్తజన హృదయాలు పులకించే అద్భుత ఘట్టానికి ముహూర్తం కుదిరింది. సర్వాంగ సుందరంగా ముస్తాబైన రేణుక ఎల్లమ్మ అమ్మవారి క్షేత్రం వార్షిక బ్రహ్మోత్సవాలకు సిద్ధమైంది. ఈ నెల 23వ తేదీ నుండి 25వ తేదీ వరకు మూడు రోజుల పాటు జరిగే ఈ ఉత్సవాలకు ఆలయం విద్యుత్ దీపాల కాంతులతో ధగధగలాడుతోంది. ఆలయ చైర్మన్ చీదేటి వెంకటరెడ్డి, కమిటీ సభ్యుల సమన్వయంతో భక్తులకు ఎలాంటి లోటు రాకుండా అత్యంత ప్రతిష్టాత్మకంగా ఏర్పాట్లు చేసినట్లు ఈవో అంబటి నాగిరెడ్డి తెలిపారు.

**-కనులపండువగా.. లోకకల్యాణం..**

ఉత్సవాల్లో అత్యంత కీలకమైన ఘట్టం 24వ తేదీన ఆవిష్కృతం కానుంది. ఉదయం 10:30 గంటలకు అమ్మవారి కల్యాణ మహోత్సవాన్ని వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య శాస్త్రోక్తంగా నిర్వహించనున్నారు. కళ్యాణం సందర్భంగా భక్తులను అలరించేందుకు ప్రత్యేక కోలాటాలు, సాంస్కృతిక నృత్య ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. అనంతరం మధ్యాహ్నం 1:00 గంటకు భక్తులందరికీ భారీ ఎత్తున అన్నప్రసాద వితరణ (అన్నదానం) జరగనుంది.

**మంత్రి ప్రత్యేక పూజలు...**

లోకపావని కల్యాణాన్ని వీక్షించేందుకు రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వం తరపున అమ్మవారికి పట్టువస్త్రాలు, తలంబ్రాలను సమర్పించి ప్రత్యేక పూజలు చేయనున్నారు.

**25న బోనాల కోలాహలం.. శతఘటభిషేకం..**

ఉత్సవాల చివరి రోజైన 25న ఆలయంలో ఆధ్యాత్మిక శోభ మిన్నంట నుంది. ఉదయం 8:00 గంటలకు భక్తిశ్రద్ధలతో అమ్మవారికి 'శతఘటభిషేకం'.?సాయంత్రం 4:00 గంటలకు మహిళల నైవేద్యాల సమర్పణ.. 'బోనాల ఉత్సవం'.రాత్రి 7:00 గంటలకు: అత్యంత వైభవంగా జరిగే 'ఏకాంత సేవ'తో బ్రహ్మోత్సవాలకు ముగింపు.

**మంది భక్తులకు 'చల్లని' వసతులు..**

ఈ సారి బ్రహ్మోత్సవాలకు సుమారు 15 వేల నుండి 20 వేల మంది భక్తులు తరలివచ్చే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఎండ తీవ్రత దృష్ట్యా భక్తులకు ఇలాంటి ఇబ్బందులు రాకుండా ఉండేందుకు ఆలయ పరిసరాల పొడవునా చల్లని పందిళ్లు వేశారు. ప్రతి ఒక్కరికీ సరిపడా స్వచ్ఛమైన త్రాగునీటి సౌకర్యం కల్పించారు. తోపులాటలు జరగకుండా, శాంతిభద్రతల సమస్య రాకుండా గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.కాగా అమ్మవారి కృపాకటాక్షాల కోసం భక్తులంతా ఈ వేడుకల్లో పాల్గొని తరించాలని ఆలయ కమిటీ సాదరంగా ఆహ్వానిస్తోంది.



## విద్యార్థులు డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి

మహమ్మదాబాద్, జూన్ 22. అక్షర కలం ;

అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని మహమ్మదాబాద్ జెడ్పీహెచ్ఎస్ మరియు జూనియర్ కళాశాలలో విద్యార్థులకు డ్రగ్స్ నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ శేఖర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. యువత మాదకద్రవ్యాలకు బానిస కాకుండా అప్రమత్తంగా ఉండాలని, క్షణిక ఆనందం కోసం తీసుకునే తప్పు నిర్ణయాలు జీవితాన్ని నాశనం చేస్తాయని ఆయన హెచ్చరించారు. డ్రగ్స్ వల్ల ఆరోగ్యం, కుటుంబం, భవిష్యత్, చదువు, ఉపాధి అన్నీ దెబ్బతింటాయని వివరించారు. విద్యార్థులు చెడు స్నేహాలకు దూరంగా ఉండి చదువు, క్రీడలు, మంచి అలవాట్లపై దృష్టి పెట్టాలని సూచించారు. మాదకద్రవ్యాల విక్రయం లేదా వినియోగంపై ఎక్కడైనా సమాచారం తెలిసినా వెంటనే పోలీసులకు లేదా 1908 హెల్ప్‌లైన్‌కు సమాచారం అందించాలని కోరారు. సమాజం మొత్తం కలిసి పనిచేస్తేనే డ్రగ్స్ రహిత తెలంగాణ లక్ష్యాన్ని సాధించగలమని పేర్కొన్నారు. తెలంగాణలో డ్రగ్స్ నియంత్రణకు ఈగిల్ ఫోర్స్ ప్రత్యేకంగా పనిచేస్తూ ప్రజల్లో అవగాహన కల్పిస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొని డ్రగ్స్‌కు దూరంగా ఉంటామని ప్రతిజ్ఞ చేశారు.



## బొట్లగడ్డ తండా ప్రభుత్వ పాఠశాల పునఃప్రారంభం

### ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుబాటులో ఉంటుంది: ఎంఈఓ రాజు నాయక్

మహమ్మదాబాద్, జూన్ 22.. అక్షర కలం :

మహమ్మదాబాద్ మండలంలోని బొట్లగడ్డ తండా ప్రాథమిక పాఠశాల పునఃప్రారంభ కార్యక్రమం సోమవారం ఘనంగా నిర్వహించారు. మండల విద్యాశాఖ అధికారి (ఎంఈఓ) రాజు నాయక్, మండల విద్యా విభాగం అధికారి సురేందర్ రెడ్డి సంయుక్తంగా పాఠశాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు, మధ్యాహ్న భోజనం తదితర సౌకర్యాలు ప్రభుత్వం కల్పిస్తోందని తెలిపారు. ప్రతి తల్లిదండ్రి తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించి వారి భవిష్యత్తుకు బాటలు వేయాలని గ్రామస్థులకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో తండా సర్పంచ్ రాంచందర్, గ్రామ కార్యదర్శి, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు. పాఠశాల పునఃప్రారంభం సందర్భంగా విద్యార్థులకు ఆహ్వానం పలుకుతూ కొత్త విద్యా సంవత్సరాన్ని ఉత్సాహంగా ప్రారంభించారు.




## వాయు, జల కాలుష్యాలతో వ్యాధుల బారిన ప్రజలు.. నిబంధనలు పాటించని పరిశ్రమ- బ్లూ క్రాఫ్ట్ ఆగ్రో ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ.. కంపెనీ ముందు గ్రామస్తుల ధర్నా

సంగారెడ్డి ప్రతినిధి,అక్షర కలం..

సదాశివపేట మండలం నంది కంది సమీపంలోని బ్లూ క్రాఫ్ట్ ఆగ్రో ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ముందు నంది కంది గ్రామస్తులు మెరుపు ధర్నా చేపట్టారు. కంపెనీ నుండి వస్తున్న విషవాయువులు గ్రామంలోని ప్రజలను మింగేస్తున్నాయని వ్యాధుల బారిన పడుతున్నారని జల కాలుష్యం వాయు కాలుష్యం విపరీతంగా జరుగుతోందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. కంపెనీ కి క్లోజింగ్ ఆర్డర్స్ ఉన్న అవేవీ పట్టించుకోకుండా యాజమాన్యం కార్మికులతో పని చేయించుకుంటూ కంపెనీ యధా విధంగా నడిపిస్తుందని ప్రజల ఆవేదనను అర్థం చేసుకోకుండా వ్యర్థ జలాలను వదులుతూ మూగజీవాల పాలిట యమకింకరులుగా కంపెనీ యజమానులు మారారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే స్థానిక యువతకు కంపెనీలో ఉద్యోగాలు ఇవ్వకుండా బీహార్,ఉత్తరప్రదేశ్ వంటి రాష్ట్రాల వ్యక్తులకు కంపెనీలో అవకాశం ఇస్తున్నారని స్థానికులకు వెంటనే ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. క్లోసింగ్ ఆర్డర్స్ ఉన్నా కంపెనీ ఎలా నడుస్తోందని, దీనిపై పి సి బి ఏం చర్యలు తీసుకుందని నంది కంది సర్పంచ్ స్రవంతి విజయభాస్కర్ రెడ్డి ప్రశ్నించారు. చూస్తూ చూస్తూ నంది కంది గ్రామం కాలుష్య కోరల్లోకి వెళ్తూ ఉంటే పిసిబి పట్టించుకోకుండా యాజమాన్యం దగ్గర ముడుపులు తీసుకుందా అని ఆయన ప్రశ్నించారు. నంది కంది గ్రామ పరిధిలో ఉన్న కంపెనీ గ్రామస్తుల డిమాండ్లకు తలొగ్గి సమస్యలను వెంటనే పరిష్కరించాలని లేకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని కంపెనీ యాజమాన్యాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నంది కంది ఉపసర్పంచ్ శివరాం, వార్డు సభ్యులు, అమరేందర్ రెడ్డి గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## రైతులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలి

మెట్ పెల్లి జూన్ 22 (అక్షర కలం) గత కెసిఆర్ ప్రభుత్వాము పసుపు, మక్కలు కొనుగోలు కేంద్రాలు, చెరుకు ఫ్యాక్టరీ పునరుద్ధరణ చేయాలని కోరుతూ జిల్లా ఐక్యవేదిక ఆధ్వర్యంలో రైతులు శాంతియుతంగ మెట్ పెల్లి పాత బస్టాండ్ చౌరస్తా లో దాదాపు 5000 మంది రైతులతో శాంతియుతంగా నిరసన తెలపడం జరిగింది. కానీ జిల్లా వ్యాప్తంగా 5000 మంది రైతులు పాల్గొంటే కక్షపూరితంగా 36 మంది రైతులపై అప్పటి ప్రభుత్వం రైతులపై అక్రమ కేసులు బనాయించి కోర్టు చుట్టూ తిప్పడంతో రైతులు చాలా ఇబ్బందులకు పడుతున్నమన్నారు . వ్యవసాయంపై ఆధారపడే రైతులం పశువులు, పంటలను వదిలి కోర్టు చుట్టూ తిరగడం జరుగుతుందన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం. సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటికైనా గత ప్రభుత్వం మా రైతులపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే రద్దుచేసి రైతులకు న్యాయం చేయాలని రైతులు ఆవేదన వ్యక్తం పరిచారు ఈ సందర్భంగా రైతు నాయకులు మాట్లాడుతూ రైతుల సమస్యలపై శాంతియుతంగా రైతు ఐక్యవేదిక ఆధ్వర్యంలో జిల్లా రైతులతో మెట్ పెల్లి లో శాంతియుతంగా నిరసన తెలిపి అధికారులను కలిసి సమస్యలతో కూడిన వినతిపత్రం ఇచ్చేందుకు వెళ్ళినారు. కానీ గత ప్రభుత్వం రైతులపై కక్ష గట్టి .ఉక్కు పాదం మోపి కొంతమంది రైతులపై కావాలని అక్రమ కేసులు పెట్టి నానా ఇబ్బందులు గురిచేసింది. 2021 నుండి ఇప్పటివరకు కోర్టు చుట్టూ తిరగడం జరుగుతుందన్నారు. రైతులపై దయ తలచి వ్యవసాయమే ఆధారంగా జీవిస్తున్న మమ్మల్ని ఇప్పటికైనా ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ. ప్రజా పాలన రైతు శ్రేయస్సు కోరే ప్రభుత్వంలో రైతులకు మేలు జరుగుతుందని రైతులు ఆశాభావం వ్యక్తపరిచారు .ఈ కార్యక్రమంలో రైతు నాయకులు పన్నాల తిరుపతిరెడ్డి,కోడిపెల్లి గోపాల్ రెడ్డి,మామిడి నారాయణ రెడ్డి, మారు తదితరులు రైతులు ఉన్నారు




# ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలపై సమగ్ర నివేదికలు అందించాలి ... జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

సంగారెడ్డి ప్రతినిధి,అక్షరకలం..

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా జిల్లాలో నిర్వహించిన వివిధ కార్యక్రమాలకు సంబంధించిన సమగ్ర నివేదికలను శాఖల వారీగా సిద్ధం చేసి సమర్పించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ గ్రీవెన్స్ హాల్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం అనంతరం అన్ని శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, రెవెన్యూ అధికారులతో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, ప్రగతి ప్రణాళిక కార్యక్రమాల అమలును పర్యవేక్షించి, సమీక్షించేందుకు ప్రభుత్వం అన్ని జిల్లాలకు ప్రత్యేక అధికారులను నియమించిందన్నారు. సంగారెడ్డి జిల్లాకు ప్రత్యేక అధికారిగా నియమితులైన ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ, సీనియర్ ఐఏఎస్ అధికారి డా. క్రిస్టినా జడ్ చోంగ్తు జిల్లాకు విచ్చేసి ప్రగతి ప్రణాళిక కార్యక్రమాల అమలుపై సమీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. దీనిని దృష్టిలో ఉంచుకుని ఆయా శాఖలు తమ పరిధిలో గ్రామ, మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిలలో అలాగే వార్డులు, మున్సిపల్ పట్టణాల్లో నిర్వహించిన గ్రామ సభలు, ప్రత్యేక సమావేశాలు, అవగాహన కార్యక్రమాలు తదితర కార్యక్రమాల పూర్తి వివరాలను సమగ్రంగా సిద్ధం చేసి సోమవారం సాయంత్రంలోపు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. ప్రగతి ప్రణాళిక సభల సందర్భంగా ప్రజల నుంచి అందిన వినతులు, సమస్యలు, వాటి పరిష్కారానికి చేపట్టిన చర్యలు, శాఖల వారీగా థీమ్ ఆధారంగా అమలు చేసిన కార్యక్రమాలు, వివిధ సంక్షేమ పథకాల ద్వారా లబ్ధిదారులకు చేకూరిన ప్రయోజనాలు, సాధించిన లక్ష్యాలు తదితర అంశాలను నివేదికల్లో స్పష్టంగా పొందుపరచాలని సూచించారు. ప్రజా పాలన లక్ష్యాలను సమర్థవంతంగా అమలు చేయడంలో ప్రతి శాఖ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, నివేదికలు ఖచ్చితమైన సమాచారంతో సిద్ధం చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు, అన్ని శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.



## పోలీసు నైపుణ్యాల ప్రదర్శనకు డ్యూటీ మీట్ ఉత్తమ వేదిక: జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

జగిత్యాల జూన్ 22 (అక్షర కలం)

పోలీస్ అధికారులు, సిబ్బంది విధుల్లో మరింత సమర్థవంతంగా రాణించాలంటే వృత్తి నైపుణ్యం అత్యంత అవసరమని, నేర దర్యాప్తు, శాస్త్రీయ ఆధారాల సేకరణ, కేసుల ఛేదన, ప్రజా భద్రత పరిరక్షణ వంటి అంశాల్లో నిరంతరం తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ పేర్కొన్నారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహిస్తున్న జిల్లా 3వ పోలీస్ డ్యూటీ మీట్--2026 కార్యక్రమాన్ని ఎస్పీ అదనపు ఎస్పి తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, పోలీసు సిబ్బందిలో వృత్తిపరమైన నైపుణ్యాలను పెంపొందించేందుకు, ఆధునిక దర్యాప్తు పద్ధతులు, ఫోరెన్సిక్ సాంకేతికతలు, నేర పరిశోధనలో అనుసరించాల్సిన ఉత్తమ విధానాలపై అవగాహన పెంపొందించేందుకు డ్యూటీ మీట్ ఒక గొప్ప వేదికగా నిలుస్తుందని అన్నారు. పోలీసు శాఖలో ప్రతి అధికారి, సిబ్బంది చట్టాలపై సంపూర్ణ అవగాహనతో పాటు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు. నేరస్థులను శాస్త్రీయ ఆధారాలతో న్యాయస్థానంలో దోషులుగా నిరూపించే సామర్థ్యాన్ని పెంపొందించుకోవడం అత్యంత అవసరమని పేర్కొన్నారు. పోలీస్ డ్యూటీ మీట్ ద్వారా పోలీసు అదికారులు,సిబ్బంది తమ నైపుణ్యాలను ప్రదర్శించేందుకు, అనుభవాలను పంచుకోవడానికి, వినూత్న ఆలోచనలను పరస్పరం మార్పిడి చేసుకునేందుకు చక్కటి వేదిక అని అన్నారు. ఈ డ్యూటీ మీట్‌లో కంప్యూటర్, ఫోరెన్సిక్ సైన్స్, ఫింగర్‌ప్రింట్స్, బాంబ్ డిస్పోజల్, , డాగ్ స్క్వాడ్ ట్రాకింగ్, ఎక్స్‌ప్లోజివ్స్, యాంటీ-సబోటేజ్ చెకింగ్, మరియు కంప్యూటర్ అవగాహన, ఫోటోగ్రఫీ, వీడియోగ్రఫీ, తదితర విభాగాల్లో పోటీలు నిర్వహించబడుతున్నాయని తెలిపారు. వివిధ విభాగాల్లో ప్రతిభ కనబరిచిన అధికారులు, సిబ్బందికి జోనల్ స్థాయి పోటీల్లో పాల్గొనే అవకాశం లభిస్తుందని అదేవిధంగా జాతీయ స్థాయిలో నిర్వహించే పోలీస్ డ్యూటీ మీట్‌లో విజేతలకు విశేష గుర్తింపు లభిస్తుందని, రాష్ట్రాలు మరియు ఇతర ప్రాంతాల పోలీసు అధికారుల మధ్య సమన్వయం, సహకారం, వృత్తిపరమైన అనుభవాల మార్పిడి పెరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చేతన్ నితిన్, ఐపీఎస్, డీఎస్పీ పురుషోత్తం రెడ్డి, రాములు, ఇన్‌స్పెక్టర్లు ఆరిఫ్ అలీ ఖాన్,సుధాకర్,కరుణాకర్,రవి, లక్ష్మీనారాయణ,కిరణ్ కుమార్,వేణు,ఎస్. ఐ లు మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.




## ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకొని సాధించే దిశగా పట్టుదలతో కృషి చేయాలి

### రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి

అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, జూన్ 22:

యువత ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకొని సాధించే విధంగా పట్టుదలతో కృషి చేయాలని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి తెలిపారు. సోమవారం పట్టణంలో ఏర్పాటు చేసిన జర్మన్ భాషా శిక్షణ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, సింగరేణి సంస్థ ఏరియా జనరల్ మేనేజర్ రాధాకృష్ణలతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ, యువత లక్ష్యాలను ఉంచుకొని వాటిని సాధించే దిశగా పట్టుదలతో కృషి చేయాలని తెలిపారు. టామ్ కామ్ సంస్థ ద్వారా విదేశాలలో ఉపాధి అవకాశాలను కల్పించడం జరుగుతుందని, ఈ నేపథ్యంలో అభ్యర్థులు జర్మన్ భాషను ఇష్టంగా నేర్చుకోవాలని తెలిపారు. ఉద్యోగాలు పొందిన వారు తమ తల్లిదండ్రులను సంతోషంగా చూసుకోవాలని, ఇతరులకు ఆదర్శంగా నిలిచి మరింత మందికి అవకాశాలు కల్పించేలా కృషి చేయాలని తెలిపారు. విదేశాలలో స్థానిక నిబంధనల ప్రకారం నడుచుకోవాలని, పనిలో బాస్ మేనేజ్మెంట్ 70 శాతం ఉంటే పని 30 శాతం ఉంటుందని, అభ్యర్థులు నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా అనేక ఉపాధి అవకాశాలు ఉన్నాయని, జర్మనీలో నైపుణ్యం కలిగిన యువతకు భారీగా ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని తెలిపారు. జర్మనీలో వారానికి కేవలం 32 నుండి 35 గంటల పని సమయం మాత్రమే ఉంటుందని, మిగతా సమయంలో ఇతర నైపుణ్యాలను అభివృద్ధి చేసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. యువతలో క్రమశిక్షణ, పట్టుదల, లక్ష్యసాధనపై దృష్టి ఉండాలని, జర్మన్ భాషను నేర్చుకోవడానికి ప్రతిరోజూ సాధన చేయాలని సూచించారు. జర్మనీలో ఉద్యోగం సాధించాలనే స్పష్టమైన లక్ష్యంతో శిక్షణ పొందితే విజయం సాధిస్తారని అన్నారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ,, శిక్షణ కేంద్రంలో అందిస్తున్న జర్మన్ భాషా శిక్షణను ఏకాగ్రతతో నేర్చుకోవాలని, కమ్యూనికేషన్ స్కిల్స్ అభివృద్ధి చేసుకోవాలని తెలిపారు. భాష శిక్షణను నిదానంగా, స్పష్టంగా నేర్చుకోవాలని శిక్షణ కాలం పూర్తి అయ్యేసరికి భాషపై పట్టు సాధించాలని, నైపుణ్యం సంపాదించాలని తెలిపారు. విదేశాలలో ఉన్న అవకాశాలను అందిపుచ్చుకుని అభివృద్ధి చెందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, శిక్షకులు, యువత, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



## బడంగ్ పేటలోని సమస్యలకు శాశ్వత పరిష్కారాలు చేయాలి :

### నవ తెలంగాణ విద్యార్థి పరిషత్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సూర్ణకంటీ రంజీత్ కుమార్ :



హైదరాబాద్ : జూన్ 22, ( అక్షర కలం న్యూస్ ):

సోమవారం నవ తెలంగాణ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో.. బడంగ్‌పేట్ లైబ్రరీ లో ఇందిరమ్మ క్యాంటీన్, డ్రెయినేజీ సమస్య కు శాశ్వత పరిష్కారం, వాటర్ ఫిల్టర్లు ఏర్పాటు చేయాలని ప్రజావాణి లో రంగారెడ్డి డిస్ట్రిక్ట్ కలెక్టర్ నారాయణ రెడ్డి గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది... ఈ కార్యక్రమంలో నవ తెలంగాణ విద్యార్థి పరిషత్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సూర్ణగంటి రంజిత్ కుమార్,నాయకులు క్రిష్ణ(కిట్టు), గోపి, శంకర్, మోతిలాల్,రవి పాల్గొన్నారు..

# "మత్తు వదలండి... మైదానాలు చేరండి"

## రాష్ట్ర క్రీడాశాఖ మంత్రి వాకిటి శ్రీహరి:

హైదరాబాద్ : జూన్ 22,( అక్షర కలం న్యూస్ ):

మత్తు వదలండి... మైదానాలు చేరండి అని యువతకు పిలుపునిచ్చారు రాష్ట్ర క్రీడా, పశుసంవర్ధక శాఖ, పాడి పరిశ్రమాభివృద్ధి,మత్స్య,యువజన సర్వీసుల శాఖా మంత్రి వాకిటి శ్రీహరి . మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో ఇండోర్ స్టేడియం గ్రౌండ్ మైదానంలో తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో 12 కోట్ల 53 లక్షల రూపాయల వ్యయంతో పలు ఆధునిక క్రీడా సదుపాయాల నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడుతూ ....పాలమూరు బిడ్డ అయిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్రీడలకు అత్యంత ప్రాధాన్యత నిస్తూ క్రీడా కారులకు అన్ని రకాల సదుపాయాలు కల్పిస్తున్నారని తెలిపారు .అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా నిర్మించనున్న 400 మీటర్ల 8 లైన్ల సింథటిక్ అథ్లెటిక్స్ ట్రాక్ ద్వారా జిల్లాలోని యువ క్రీడాకారులకు ఉన్నత స్థాయి శిక్షణ అందే అవకాశం కలుగుతుందని అన్నారు. క్రీడలు కేవలం వినోదం మాత్రమే కాకుండా జీవన శైలిని మార్చే శక్తివంతమైన సాధనం అని ఆయన అన్నారు. ప్రతి యువకుడు క్రీడలపై ఆసక్తి పెంపొందించుకుని క్రమశిక్షణతో ముందుకు సాగాలన్నారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలో వివిధ నియోజకవర్గాల్లో ఇప్పటికే సుమారు 80 కోట్ల రూపాయల నిధులు కేటాయించినట్లు తెలిపారు. క్రీడా రంగ అభివృద్ధి కోసం అవసరమైతే వంద కోట్ల రూపాయల వరకు ఖర్చు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి స్పష్టం చేశారు. యువత టైమ్‌పాస్‌గా కాకుండా క్రీడలను సీరియస్‌గా తీసుకుని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరచాలని పిలుపునిచ్చారు. గ్రామ స్థాయి నుంచి అంతర్జాతీయ స్థాయి వరకు క్రీడాకారులను తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. జిల్లాలో స్విమ్మింగ్ పూల్ ను స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ ఆధ్వర్యంలోనే నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. స్పోర్ట్స్ అసోసియేషన్లు మరింత చురుకుగా పనిచేసి గ్రామ స్థాయి నుండి యువతలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయాలని సూచించారు. క్రీడా ప్రాజెక్టులకు గ్రీన్ ఛానల్ ద్వారా త్వరితగతిన అనుమతులు ఇచ్చి పనులను వేగవంతం చేయనున్నట్లు మంత్రి వెల్లడించారు. లక్షలాది యువతకు క్రీడల ద్వారా అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ ధ్యేయమని ఆయన పేర్కొన్నారు. ఈ నెల 17 నుండి 26 వరకు నిర్వహించనున్న నషా ముక్త్ భారత్ సప్తాహ్ సందర్భంగా మాదక ద్రవ్యాల కు దూరంగా ఉండాలని మంత్రి విద్యార్థుల చేత మంత్రి ప్రతిజ్ఞ చేయించారు .మాదక ద్రవ్యాల నిర్మూలన పై పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మంత్రి తో పాటు ఎమ్మెల్యే ఎన్నం శ్రీనివాసరెడ్డి, తెలంగాణ ఒలింపిక్ సంఘం అధ్యక్షులు జితేందర్ రెడ్డి, సాట్స్ చైర్మన్ శివసేనా రెడ్డి, జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా, జిల్లా ఎస్.పి శ్రీమతి డి.జానకి, మేయర్ శ్రీమతి గుమ్మాల మమత శ్రీనివాస్, రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్, ఒలింపిక్ సంఘం జిల్లా అధ్యక్షులు వెంకటేష్,అధికారులు తదితరులు పాల్గొన్నారు.



అక్షర కలం
తెలుగు దినపత్రిక

సంపాదకీయం...

# సంపూర్ణ ఆరోగ్య ప్రక్రియ యోగా... !

మన రుషులు అందించకినే అద్భుత ఆరోగ్య ప్రక్రియ యోగా. ఆధునిక కాలంలో మనమంతా చేస్తున్న కసరత్తులకు పూర్వమే రుషులు యోగా ద్వారా మన శరీరాన్ని అదుపులో పెట్టుకోవడమెలాగో ఆచరించి చూపారు. వేల ఏళ్లుగా ఈ యోగా అన్నది ఆనాటి దినచర్యలో భాగం. యోగాతో సంపూర్ణ ఆరోగ్యం సాధించవచ్చని నిరూపితం అయ్యింది. ఇతర వ్యాయామాకంటే భిన్నమైన యోగాభ్యాసము దానిలో నిబిడీకృతంగా ఉన్న ఆద్యాత్మిక భావం కారణంగా దేశవిదేశాలలో విశేషప్రాచుర్యాన్ని సంతరించుకున్నది.ఆరోగ్యమే మహాభాగ్యం అన్న నానుడికి యోగా పరమౌషధం. యోగా చేసేవారిలో ధృఢత్వం, మానసిక ప్రశాంతతను గమనించవచ్చు. ముఖ్యంగా పాశ్చాత్యదేశాల యోగా ప్రాచుర్యము, ఆదరణ అమోఘమైనది. పాశ్చాత్య దేశీయులకు యోగా మీద ఉన్న విశేషమైన మక్కువ, ఆకర్షణ లోక విదితం. బుద్ధ ఆరామలాలో ఇచ్చేశిక్షణలో యోగా కూడా ఒక భాగమే. వారి వేషధారణ క్రమశిక్షణ ప్రపంచ ప్రాముఖ్యత ఆకర్షణ సంతరించుకున్నది. భారతీయ సంప్రదాయిక యోగశిక్షణా తరగతులను అనేక దేశాలలో నిర్వహిస్తున్నారు. ఇతర వ్యాయాయములు శరీరదారుఢ్యాన్ని మాత్రమే మెరుగు పరచడములోదృష్టిని సారిస్తాయి. యోగా భ్యాసము ధ్యానం, ప్రాణాయామం లాంటి పక్రియలు మానసిక ఏకాగ్రత వలన మానసిక ప్రశాంతతను కలిగించి మానసిక ఆరోగ్యానికి కూడా దోహద పడుతుంది. మానసిక వత్తిడులు, హృద్రోగము, రక్తపోటు లాంటి వ్యాధుల తీవ్రత తగ్గించటానికి తోడ్పడుతుందని ప్రయోగాత్మకంగా యోగా నిరూపించింది. సనాతన సంప్రదాయమైన యోగా అధునిక కాలంలో కూడా అనేకమంది అధునికుల అభిమానాన్ని చూరగొన్నది. ప్రధాని మోడీ చొరనవతో ఐక్యరాజ్య సమితి జూన్ 21న యోగా దినోత్సవం జరుపుకోవడానికి అంగీకరించింది. దీంతో ప్రపంచవ్యాప్తంగా 21న అంతర్జాతీయ యోగా జరుపుకుంటున్నాం. ఇది భారతీయులకు గర్వకారణంగా చెప్పుకోవాలి. జూన్ 21 ఉత్తరార్ధగోళంలో అత్యధిక పగటి సమయం ఉన్న రోజు. ప్రపంచంలోని పలు ప్రాంతాల్లో ఆ రోజుకు ప్రత్యేకత కూడా ఉంటుంది. ఎక్కువ పగటి సమయం ఉన్న రోజుగా గుర్తింపు పొందడంతో అదే రోజును అంతర్జాతీయ యోగా దినోత్సవంగా జరుపుకోవాలని ఐక్యరాజ్యసమితికి ప్రధాని మోదీ సూచించారు. దీంతో అంతర్జాతీయ యోగ దినోత్సవము ప్రతి సంవత్సరం జూన్ 21 న జరుపడానికి నిశ్చయించారు. 2014 సెప్టెంబరు 27న భారత ప్రధాని నరేంద్రమోడి ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం ప్రతి సంవత్సరం జూన్ 21న జరుపుకొనుట గురించి ప్రతిపాదన చేశారు. ఈ తీర్మానానికి 193 ఐరాస ప్రతినిధులలో 175 మంది మద్దతు ఇచ్చారు. భద్రతా కమిషన్‌లో శాశ్వత సభ్యులుగా ఉన్న భారతదేశం, అమెరికా, ఇంగ్లాండ్, చైనా, ఫ్రాన్స్, రష్యా వంటి దేశాలు కూడా ఈ తీర్మానానికి సహ ప్రతినిధులు. విస్తృతమైన చర్చల తరువాత డిసెంబర్ 2014 లో ఆమోదించబడింది. 2015 జూన్ 21 న, మొదటి అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ప్రపంచవ్యాప్తంగా జరుపుకున్నారు. మన యోగా గురించి వేల ఏళ్ల క్రితం ఆచారంలో ఉన్నట్లు పురాణాలు, ఇతిహాసాల్లో ఉంది. ఈశ్వరుడు తపస్సు చేస్తున్నప్పుడు పద్మాసనంలో ధ్యానయోగంలో ఉన్నట్లు పురాణాలలో వర్ణించబడి ఉంది. లక్ష్మీదేవి ఎప్పుడు పద్మాసినియే, మహా విష్ణువు నిద్రను యోగనిద్రగా వర్ణించబడింది. తాపసులు తమ తపసును పద్మాసనంలోనే చేసినట్లు పురాణ వర్ణన. ఇంకా లెక్కకు మిక్కిలి ఉదాహరణలు హిందూ సంప్రదాయంలో చోటు చేసుకున్నాయి. బుద్ధ సంప్రదాయంలో, జైన సంప్రదాయం లోను, సన్యాస శిక్షణలోను యోగా ప్రధాన పాత్ర పోషిస్తుంది. సింధు నాగరికత కుడ్య చిత్రాల ఆధారంగా యోగా వారి నాగరికతలో భాగంగా విశ్వసిస్తున్నారు. 11 వ శతాబ్దమున ఘూరఖ్స్ నాద్ శిశ్యుడగు స్వామి స్వాత్వారామ ముని హఠయోగం అను యొగ శాస్త్ర గ్రంథం వ్రాసి యున్నారు. ఇందులో ఆసనములను, ప్రాణాయామ పద్ధతులను, బంధములను, ముద్రలను, క్రియలను సవిస్తారముగ వ్రాసి యున్నారు. అనేక వేల ఆసనములలో 84 ఆసనములను ముఖ్యమైనవిగా చెప్పబడినవి. ముఖ్యముగ ధ్యానమునకు కావలసిన సుఖాసనము, సిద్దాసనము, అర్ధ పద్మాసనము, పద్మాసనములు ముఖ్యమని చెప్ప బడింది. ఇదె విధముగ పాతంజలి యొగ శాస్త్రమున – స్థిరసుఖ మాసనమ్– అని ఆసనము నకు నిర్వచనము ఉంది. ప్రాణాయామ సాధనలో – సూర్య భేదన, ఉజ్జాయి, శీతలి, సీత్కారి, భస్త్రిక, భ్రామరి, ప్లావని, మూర్ఛ – ఇతి అష్ట కుంభకాని వంటి 8 ప్రాణాయమములు చెప్ప బడెను. జాలంధర బంధము, మూల బంధము, ఉడ్యాన బంధము – ఈ మూడు బంధములు ముఖ్యమని చెప్పబడెను. ముద్రలలో మహాముద్ర, మహాబంధ, మహాభేధ – ముఖ్య మగు ముద్రలుగ చెప్ప బడెను. శరీరమునకు బహిర్ అంతర్ శుచి చాల అవసరముగ ఈ హఠయొగమున ప్రధాన అంశముగ



చెప్పబడింది.–ధవుతి, నేతి, వస్తి, నౌలి, త్రటకం, తధా కఫాల భాతి ఏతాని షట్ కర్మాణి – అని వివరణగలదు.. అంటే యోగాలో ఏయే ఆసనం వేస్తే..ఏయే అవయవం బాగా పనిచేస్తుందన్న విషయం దాగివుంది. అందుకే శరీరాన్ని మన అదుపులో ఉంచుకుని శారీరక, మానసిక ప్రశాంతతను పొంతేందుకు చేసే విధానమే యోగ. యోగతో ఆరోగ్యం మన స్వాధీనంలో ఉంటుంది. శ్వాస ప్రక్రియ వలన ఆరోగ్యం స్థిరంగా ఉంటుంది. అలాగే మన జఠరం బాగా పనిచేసి అవయవాలు పనిచేయ డానికి దోహదపడుతుంది. ఇలాంటి యోగను ఏటా అంతర్జాతీయంగా జరుపుకోవాలన్న నిర్ణయం వల్ల ఇప్పుడు ప్రపంచ దేశాల్లో యోగా ప్రాముఖ్యతను గుర్తించారు. మన నిత్య జీవితంలో యోగాను భాగం చేసుకుంటే ఆరోగ్యం మన అదుపులో ఉంటుంది. శరీరం అదుపులో ఉంటుంది. దీనిని ప్రతి ఒక్కరూ భాగం చేసుకుంటే జీవితం సుఖమయంగా సాగగలదు.

# ఎంపీ వద్దిరాజు వైరాలో జరిగిన బీఆర్ఎస్ కార్యకర్తల సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరు

**మనందరికి సుప్రీం లీడర్ కేసీఆర్: ఎంపీ వద్దిరాజు**

**తెలంగాణ ప్రజలకు కేసీఆర్ నాయకత్వమే శ్రీరామరక్ష: ఎంపీ వద్దిరాజు**

**బీఆర్ఎస్ ఘన విజయం సాధించడం, కేసీఆర్ తిరిగి ముఖ్యమంత్రి కావడం తథ్యం: ఎంపీ వద్దిరాజు**

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి :**



తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు మనందరికి సుప్రీం లీడర్ అని,ఆయన నాయకత్వమే రాష్ట్రానికి,ప్రజలకు శ్రీరామరక్ష అని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర స్పష్టం చేశారు.ఈ పార్టీలో ముఠాలకు,వర్గాలకు ఏ మాత్రం తావు లేదని,మనమందరం కూడా కేసీఆర్ నాయకత్వాన గులాబీ జెండా కింద పని చేస్తూ ముందుకు సాగుదామన్నారు.ఖమ్మం జిల్లా వైరాలోని కమ్మ వారి కళ్యాణ మండపంలో సోమవారం సభ్యత్వ నమోదు,ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (సర్)పై బీఆర్ఎస్ నియోజకవర్గ స్థాయి అవగాహన సదస్సు జరిగింది.దీనికి ఎంపీ రవిచంద్ర, పార్టీ ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంఛార్జి, ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్ రావు, శాసనమండలి సభ్యులు తాతా మధుసూదన్, మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ లు ముఖ్య అతిధులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర మాట్లాడుతూ,ఇతర పార్టీలలో మాదిరిగా బీఆర్ఎస్ లో వర్గాలు అనేవి ఉండవని,మనమంతా కూడా మహానేత కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.రామారావుల మార్గ నిర్దేశనంలో పని చేస్తూ ముందుకు సాగాలన్నారు.ఎంపీలు, ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు, నాయకులు,కార్యకర్తల పనితీరును కేసీఆర్, కేటీఆర్ లు గమనిస్తుంటారన్నారు. సభలు,సమావేశాలు ఎక్కడ జరుగుతున్నాయో,ఎవరేం పని చేస్తున్నారో,ఏం మాట్లాడుతున్నారో,ఎవరి బలమెంతనో కేసీఆర్, కేటీఆర్ లకు తెలుసని ఎంపీ వద్దిరాజు పేర్కొన్నారు.వారి ముందు ఎవరి ఆటలు సాగవని, సిఫార్సులు,పైరవీలు నడవని, పార్టీని నమ్ముకుని గులాబీ జెండా మోస్తూ కష్టపడి పని వారిని తప్పకుండా గుర్తించి అవకాశాలు,పదవులు ఇస్తారన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పోలీసులను అడ్డం పెట్టుకుని పాలన సాగిస్తున్నారని, గులాబీ సైనికులపై అక్రమంగా కేసులు బనాయించి ఇబ్బందులు పెడుతున్నారని ఎంపీ రవిచంద్ర విమర్శించారు.ఆరు నెలల తర్వాత ఆయన మాటల్ని,ఆదేశాలను మంత్రులు,అధికారులు కూడా పట్టించుకోరన్నారు. రెండేళ్లలో జరిగే ఎన్నికల్లో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో బీఆర్ఎస్ అద్భుతంగా గెల్చి రాష్ట్రంలో అధికారం చేపట్టడం,కేసీఆర్ తిరిగి ముఖ్యమంత్రి కావడం తథ్యమని ఎంపీ రవిచంద్ర ధీమాగా చెప్పారు.అప్పుడు పార్టీ కోసం అంకితభావంతో పని చేసిన వారికి పదవులు రావడం,రాష్ట్రం గొప్పగా అభివృద్ధి చెందడం జరుగుతుందని వివరించారు.ఓటర్ల జాబితా సవరణ సందర్భంగా 18 నిండిన వారందరి ఓట్లను నమోదు చేయించాలని,ఉన్న ఓట్లు గల్లంతు కాకుండా మరింత అప్రమత్తంగా ఉండాలని గులాబీ శ్రేణులకు ఎంపీ వద్దిరాజు పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో పార్టీ నాయకులు గుండాల కృష్ణ (ఆర్జేసీ),బొమ్మెర రాంమూర్తి, గిరిబాబు,కృష్ణార్జున్,మనీషా లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా “జై తెలంగాణ జైజై తెలంగాణ”,”వర్థిల్లాలి వర్థిల్లాలి కేసీఆర్ నాయకత్వం వర్థిల్లాలి”,”జిందాబాద్ జిందాబాద్ బీఆర్ఎస్ జిందాబాద్”,”రేవంత్ రెడ్డి పోవాలి–కేసీఆర్ రావాలి”అనే నినాదాలు మిన్నంటాయి.

## గున్ముక్ల మాలగుట్ట మైనింగ్ కదలికల విషయంలో జిల్లా ఎస్పీ డా. వినీత్ ని కలిసిన అఖిలపక్ష నాయకులు ;



(అక్షర కలం, నారాయణపేట జిల్లా రిపోర్టర్, జూన్,21)

ధన్వాడ మండలంలోని గున్ముక్ల మాలగుట్టలో జరుగుతున్న మైనింగ్ కదలికలపై నేడు అఖిలపక్ష నాయకులు నారాయణపేట జిల్లా పోలీసు సూపరింటెండెంట్ (ఎస్ పి) డా. వినీత్ గారిని కలిసి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా గున్ముక్ల, యంనోనిపల్లి, మంత్రోనిపల్లి, కంసాన్‌పల్లి, గుడిగండ్ల తదితర గ్రామాల ప్రజల ఆందోళనలు, మైనింగ్ వల్ల కలిగే పర్యావరణ మరియు సామాజిక ప్రభావాలను నాయకులు ఎస్ పి దృష్టికి తీసుకెళ్లారు.వినతిపత్రాన్ని స్వీకరించిన జిల్లా ఎస్పీ డా. వినీత్ సమస్యను సానుకూలంగా పరిశీలిస్తామని హామీ ఇవ్వడంతో పాటు, చట్టపరమైన అంశాలపై కొన్ని సూచనలు చేశారు. ప్రజల అభిప్రాయాలను గౌరవిస్తూ శాంతియుతంగా తమ పోరాటాన్ని కొనసాగించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు, గ్రామ పెద్దలు మరియు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే పోలీసుల ధ్యేయం

**మహబూబ్‌నగర్, జూన్ 22. అక్షర కలం :**

ప్రజలు న్యాయం కోసం పోలీసు శాఖను ఆశ్రయిస్తారని, వారి విశ్వాసాన్ని నిలబెట్టడం ప్రతి పోలీసు అధికారియుటె బాధ్యత అని జిల్లా ఎస్పీ డి. జానకి, ఐపీఎస్ పేర్కొన్నారు. సోమవారం మహబూబ్‌నగర్ జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల వినతులను ఆమె స్వీకరించి, సమస్యలను శ్రద్ధగా ఆలకించారు. ఈ సందర్భంగా కుటుంబ కలహాలు, భూ వివాదాలు, మోసపూరిత వ్యవహారాలు, వ్యక్తిగత సమస్యలకు



సంబంధించిన ఫిర్యాదులను పరిశీలించిన ఎస్పీ, సంబంధిత అధికారులతో నేరుగా మాట్లాడి ప్రతి వినతిపై తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రతి ఫిర్యాదును నిష్పక్షపాతంగా విచారించి బాధితులకు చట్టబద్ధమైన న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. సమస్యల తీవ్రతను బట్టి వెంటనే విచారణ చేపట్టి నిర్దిష్ట గడువులో నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, ప్రజలు పోలీసు శాఖపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టేందుకు ప్రతి అధికారి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని అన్నారు. ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యానికి తావు లేకుండా సమన్వయంతో పనిచేసి బాధితులకు త్వరితగతిన న్యాయం అందించాలని సూచించారు. ప్రజలు తమ సమస్యలను చట్టబద్ధమైన మార్గాల్లో పోలీసు శాఖ దృష్టికి తీసుకురావాలని, అందిన ప్రతి ఫిర్యాదును పారదర్శకంగా విచారించి తగిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పోలీసు కార్యాలయ అధికారులు, వివిధ విభాగాల పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి.. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, జూన్ 22:**



ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను త్వరగా పరిష్కరించే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి రాములు, జిల్లా రెవెన్యూ అధికారి మోతిరామ్, ట్రైనింగ్ డిప్యూటీ కలెక్టర్ విలాయత్ అలీ లతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. చెన్నూరు పట్టడానికి చెందిన లింగ కృష్ణ తాను టైల్స్, మార్బుల్ వ్యాపారం నిర్వహిస్తున్నానని, అన్ లోడింగ్ సమయంలో హమాలీలు అధిక ధరలు చెబుతూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని, ఈ విషయమై తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ అర్జీ సమర్పించారు. మంచిర్యాల పట్టణానికి చెందిన దోమల చంద్రశేఖర్ తన కూతురు మందమర్రి లోని మహాత్మ జ్యోతిబాపూలే పాఠశాలలో ఆరవ తరగతి పూర్తి చేసిందని, మంచిర్యాలలోని వసతి గృహానికి బదిలీ చేయగలరని కోరుతూ దరఖాస్తు అందజేశారు. నెన్నెల మండలం కోనంపేట గ్రామ రైతులు తమకు ముఖ్యమంత్రి గిరి వికాస్ పథకం కింద మంజూరైన బోర్లకు విద్యుత్ కనెక్షన్ ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మంచిర్యాల పట్టణంలోని ఎన్టిఆర్ నగర్ కు చెందిన చిలుక పద్మ తాము ఉంటున్న రేకుల ఇల్లు శిథిలావస్థకు చేరుకుందని, ఇందిరమ్మ ఇల్లు ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. బెల్లంపల్లి పట్టణానికి చెందిన మాగంటి సౌభాగ్యవతి తాను భూభారతి పోర్టల్ లో పాస్ పుస్తకం వివరాల సవరణ కొరకు దరఖాస్తు చేసుకున్నానని, దరఖాస్తును పరిశీలించి పరిష్కరించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. మందమర్రి మండలం అమరవాది కు చెందిన తోటపల్లి లత తన భర్త మరణించినందున జాతీయ కుటుంబ ప్రయోజన పథకం కింద ఆర్థిక సహాయం కోసం దరఖాస్తు చేసుకున్నానని, ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. మందమర్రి మండలం గద్దెరాగడి ప్రాంతానికి చెందిన గొట్టే నరేందర్ బెల్లంపల్లి మండలం బుచ్చయ్యపల్లిలో అనుమతులకు మించి మట్టి తవ్వకాలు జరిగాయని, ఈ విషయమై పూర్తి విచారణ చేపట్టాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. జన్నారం మండలం రేండ్లగూడ గ్రామానికి చెందిన సముద్రాల శంకర్ తమ గ్రామంలోని చెరువులపై జరిగిన అక్రమ ఆక్రమణలను తొలగించి చెరువులను పునరుద్ధరించాలని, శాశ్వత రక్షణ చర్యలు చేపట్టాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. అనంతరం వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో జూన్ 28న నిర్వహించనున్న పల్స్ పోలియో కార్యక్రమానికి సంబంధించి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి నరేందర్ రాథోడ్, వైద్యాధికారులతో కలిసి గోడ ప్రతులను ఆవిష్కరించారు. జూన్ 29, 30 తేదీలలో ఇంటింటికి తిరిగి పోలియో చుక్కలు వేయడం జరుగుతుందని, సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో 0–5 సంవత్సరాల పిల్లలకు పోలియో చుక్కలు వేయడం జరుగుతుందని, జిల్లా వ్యాప్తంగా 1 వేయి 836 సిబ్బంది 459 బూత్ ల ద్వారా పోలియో చుక్కల పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. పోలియో వ్యాక్సిన్ సురక్షితమైనదని, అనారోగ్యంగా ఉన్నవాళ్లు కూడా ఈ వ్యాక్సిన్ వేసుకోవచ్చని తెలిపారు. వర్షాకాలం దృష్ట్యా నీటి జనిత, కీటక జనిత వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నందున ప్రతి ఒక్కరు జాగ్రత్తగా ఉండాలని, అన్ని శాఖల సమయంతో సీజనల్ వ్యాధులు రాకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లాను పోలియో రహిత, ఆరోగ్య మంచిర్యాల గా తీర్చిదిద్దడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణాకు వ్యతిరేకంగా అవగాహన సదస్సు


**జోగులాంబ గద్వాల్ జిల్లా అక్షర కలం ప్రతినిధి**

ప్రభుత్వ జూనియర్ కళాశాల గట్టు నందు స్థానిక పోలీస్ శాఖ డిపార్ట్ మెంటు ఆధ్వర్యంలో కళాశాల విద్యార్థులకు మాదక ద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణాకు వ్యతిరేకంగా అంతర్జాతీయ దినోత్సవం పురస్కరించుకొని విద్యార్థులకు మాదకద్రవ్యాల వాడకం వల్ల కలిగే నష్టాల గురించి అవగాహన సదస్సు నిర్వహించారు. ఇట్టి కార్యక్రమాన్ని గురించి ప్రిన్సిపాల్ పి మంజుల మాట్లాడుతూ డ్రగ్స్ వాడటం వల్ల మెదడు మీద తీవ్ర ప్రభావం పడుతుందని శరీరం పూర్తిగా బలహీన పడుతుందని మనిషి మనోభావాలు పూర్తిగా మారిపోతాయని డ్రగ్స్ వాడటం అనే ఆసక్తి అలవాటుగా వ్యసనంగా మారుతుందని కుటుంబము స్నేహితులతో సంబంధాలు తగ్గిపోతాయని కుటుంబం ఆర్థికంగా నష్టపోతుందని విద్యార్థులకు సూచించారు . అంతేకాకుండా విద్యార్థులు డ్రగ్స్ కు అలవాటు పడితే జ్ఞాపకశక్తి తగ్గిపోతుందని మీ ఆలోచనలు మీ ఆధీనంలో ఉండవని విద్యార్థులకు సూచించారు.అదేవిధంగా ఏ ఎస్ ఐ అయ్యన్న మాట్లాడుతూ మాదకద్రవ్య వ్యతిరేక అవగాహన అన్నది ఒక ముఖ్యమైన సామాజిక అవగాహన కార్యక్రమం. మాదక ద్రవ్యలకు అలవాటు పడే వారికి మానసిక స్థితి లో ఆకస్మిక మార్పులు ,అలసట ,కళ్ళు ఎర్రబడటం ,బరువులో వేగవంతమైన మార్పులు ,చదువులో వెనక పడటం వంటి లక్షణాలు ఉంటాయని విద్యార్థులకు సూచించారు . ఇట్టి కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కె ఎస్ డి రాజు మాట్లాడుతూ ఐక్యరాజ్యసమితి జూన్ 26 ను మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణా వ్యతిరేకంగా అంతర్జాతీయ దినోత్సవం పాటిస్తుందని సూచించారు . ఇట్టి కార్యక్రమంలో కళాశాల టీచింగ్ నాన్ టీచింగ్ సిబ్బంది శ్రీదేవి, నేనవత్ లాల్,జయరాజ్, రాఘవేంద్ర ,అయేషా, మహేష్,శేఖర్,గోపాల్,మోహన్,నరసింహులు తదితరులు పాల్గొన్నారు




అక్షరకలం
తెలుగు దినపత్రిక

## ఆట



# టీమ్ ఇండియాకు ధోని లాంటి మెంటార్ కావాలి!




భారత క్రికెట్ జట్టు హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ లక్ష్యంగా మాజీ పేసర్ ఎస్. శ్రీశాంత్ చేసిన కొన్ని ఘాటు వ్యాఖ్యలు ఇప్పుడు క్రికెట్ వర్గాల్లో తీవ్ర చర్చకు దారితీశాయి. ప్రస్తుతం ఉన్న టీమ్ ఇండియా సెటప్‌కు గౌతమ్ గంభీర్ కంటే ఎంఎస్ ధోని లాంటి వ్యక్తి అవసరమని శ్రీశాంత్ అభిప్రాయపడ్డాడు. టీమ్ ఇండియాకు ప్రస్తుతం ఆటగాళ్లు మనస్ఫూర్తిగా గౌరవించే ఒక మార్గదర్శకుడు కావాలని, అంతేగానీ "ఆటగాళ్ల వెనుక మాట్లాడేవాడు" లేదా టీవీల్లో ప్రశంసల కోసం ప్రాకులాడే వ్యక్తి కాదని గంభీర్‌ను ఉద్దేశించి పరోక్షంగా విమర్శలు గుప్పించాడు. కాగా, ఈ పూర్తి ఇంటర్వ్యూ ఇంకా విడుదల కావాల్సి ఉంది. ఇటీవల న్యూజిలాండ్, సౌతాఫ్రికా వంటి జట్లతో స్వదేశంలో జరిగిన టెస్ట్ మ్యాచ్‌ల్లో భారత్ ఎందుకు ఇబ్బంది పడిందనే ప్రశ్న శ్రీశాంత్‌కు ఎదురవగా.. ఆ ప్రశ్నను మధ్యలోనే అడ్డుకుంటూ.. "అప్పుడు కోచ్ ఎవరు?" అని ఎదురుప్రశ్న వేశాడు. ఆటగాళ్ల ఎంపికకు సంబంధించిన సమస్యలపై స్పందిస్తూ.. దీనికంతటికీ గంభీరే కారణమన్నట్లుగా మాట్లాడాడు. "ముందు కోచ్‌ను మార్చండి. భారత్‌కు ఇప్పుడు కావాల్సింది కోచ్ కాదు, ఒక మంచి మెంటార్" అని శ్రీశాంత్ స్పష్టం చేశాడు. ఒక షో సజావుగా సాగడానికి డైరెక్టర్ ఎంత ముఖ్యమో, జట్టుకు కోచ్ కూడా అంతే ముఖ్యమని చెబుతూనే.. తనకు సాధారణంగా కోచ్‌లపై ఎలాంటి వ్యతిరేకత లేదని, కానీ అంతర్జాతీయ జట్లకు సాంప్రదాయ కోచ్‌ల కంటే మెంటార్ల అవసరమే ఎక్కువగా ఉంటుందని అభిప్రాయపడ్డాడు. గంభీర్ అనుసరిస్తున్న కోచింగ్ విధానం ఆటగాళ్లపై తీవ్రమైన ఒత్తిడిని పెంచుతోందని శ్రీశాంత్ ఆందోళన వ్యక్తం చేశాడు. ఫెయిల్ అయితే జట్టు నుంచి తీసేస్తామనే భయాన్ని కల్పించి, ఆటగాళ్లను ఒక కఠినమైన వ్యవస్థలోకి నెట్టే కోచ్ జట్టుకు అవసరం లేదని అన్నాడు.దీనికి ఉదాహరణగా ఎంఎస్ ధోనిని ప్రస్తావిస్తూ.. ధోని ఎప్పుడూ అలా వ్యవహరించలేదని చెప్పాడు. "జనాలు ఏమైనా చెప్పుకోవచ్చు.. కానీ ధోని ఆలోచనా విధానం, అతను ఆటగాళ్లలో నింపిన ఆత్మవిశ్వాసమే జట్టు విజయాల్లో కీలక పాత్ర పోషించాయి" అని శ్రీశాంత్ గుర్తుచేశాడు. భారత్ టీ20 ప్రపంచకప్ గెలవడంలో గంభీర్‌కు మితిమీరిన క్రెడిట్ ఇవ్వడం సరికాదని శ్రీశాంత్ వాదించాడు. "మైదానంలో చెమటోడ్చి ఆడేది ఆటగాళ్లు, కాబట్టి ఆ గుర్తింపు, క్రెడిట్ వారికే దక్కాలి" అని అన్నాడు. ప్రపంచకప్ విజయాన్ని ప్రస్తావిస్తూ.. ఆటగాళ్ల ప్రదర్శనే అక్కడ అత్యంత కీలకమని చెప్పాడు. "ఒకవేళ సంజూ శాంసన్ రాణించకపోయినా, సూర్యకుమార్ యాదవ్ కెప్టెన్సీ సరిగ్గా చేయకపోయినా, లేదా సమయానికి బౌలింగ్ మార్పులు జరగకపోయినా మనం గెలిచేవాళ్లమా? మైదానంలోకి వచ్చి కోచ్ ఏమైనా నిర్ణయాలు తీసుకున్నాడా?" అంటూ శ్రీశాంత్ ఘాటుగా ప్రశ్నించాడు. 2013 స్పాట్ ఫిక్సింగ్‌లో శ్రీశాంత్‌ను పోలీసులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. ఆ సమయంలో ధోని వల్లే శ్రీశాంత్ కెరీర్ నాశనం అయ్యిందంటూ కామెంట్స్ కూడా వినిపించాయి. అయితే ఇప్పుడు శ్రీశాంత్ ధోనిపై ప్రశంసలు కురిపించడం కాస్త విచిత్రంగానే ఉంది.






## డూప్లెసిస్ 46 బంతుల్లోనే సెంచరీ

మేజర్ లీగ్ 2026లో ఫాఫ్ డుప్లెసిస్ తొలి మ్యాచ్‌లోనే విధ్వంసం సృష్టించాడు. సియాటెల్ ఆర్కాస్‌తో జరిగిన మ్యాచ్‌లో టెక్సాస్ తరఫున ఆడిన డూప్లెసిస్ 46 బంతుల్లోనే సెంచరీ చేశాడు. 41 ఏళ్లలో 46 బంతుల్లో సెంచరీ చేసిన ఫాఫ్‌పై ప్రశంసల వర్షం కురుస్తోంది. ఈ మేజర్ లీగ్‌లో ఫాఫ్ 4 సెంచరీలతో అత్యధిక సెంచరీలు చేసిన బ్యాటర్‌గా నిలిచాడు. ఇదే మ్యాచ్‌లో సియాటెల్ ఓపెనర్ టిమ్ సైఫర్ట్ కూడా సెంచరీ చేయడం విశేషం. ఈ మ్యాచ్‌లో టెక్సాస్ ఘన విజయం సాధించింది.ఫాఫ్ డుప్లెసిస్ వావ్ అనిపించే ప్రదర్శన చేశాడు. 41 ఏళ్ల వయస్సులో కేవలం 46 బంతుల్లోనే సెంచరీ బాది తనలో ఇంకా సత్తా ఉంది అనిపించాడు. ఇంటర్నేషనల్ క్రికెట్‌కు ఎప్పుడో గుడ్ బై చెప్పిన డుప్లెసిస్.. టీ20 లీగ్‌లలో మాత్రం కొనసాగుతున్నాడు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక



## సినిమా
CINEMA




## బాలకృష్ణ మూవీలో కాజల్ అగర్వాల్

నందమూరి బాలకృష్ణ, మాస్ డైరెక్టర్ గోపీచంద్ మలినేని కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న ప్రతిష్టాత్మక చిత్రం 'ఎన్‌డికె111' నుంచి మేకర్స్ బిగ్ సర్‌ప్రైజ్ ఇచ్చారు. శుక్రవారం హీరోయిన్ కాజల్ అగర్వాల్ పుట్టినరోజు సందర్భంగా ఆమె ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేస్తూ చిత్రంలో కాజల్ హీరోయిన్‌గా నటిస్తున్నట్లు అధికారికంగా ప్రకటించారు. దీంతో గత కొన్ని వారాలుగా ఈ ప్రాజెక్ట్‌పై నెలకొన్న ఊహాగానాలకు ఫుల్‌స్టాప్ పడింది. తాజాగా విడుదల చేసిన ఫస్ట్ లుక్ పోస్టర్‌లో కాజల్ సింపుల్ చీరకట్టులో, కళ్లజోడు ధరించి అత్యంత గంభీరంగా కనిపించింది. కార్యాలయ వాతావరణంలో నిలబడి ఉన్న ఆమె లుక్‌లో సీరియస్‌నెస్, పవర్‌ఫుల్ వైబ్ స్పష్టంగా కనిపిస్తోంది. స్టార్ హీరోయిన్‌ను ఇలా డీ–గ్లామర్ లుక్‌లో చూపించడంతో పాత్రపై క్యూరియాసిటీ ఒక్కసారిగా పెరిగింది. పోస్టర్‌తో పాటు చిత్ర బృందం కాజల్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ, ఈ సినిమా ఆమె కెరీర్‌లో మరో మైలురాయిగా నిలుస్తుందని పేర్కొంది. 'భగవంత్ కేసరి' తర్వాత బాలకృష్ణ, కాజల్ కాంబినేషన్‌లో వస్తున్న రెండో చిత్రమిది. 'భగవంత్ కేసరి'లో కాజల్ పాత్రకు మంచి పేరు వచ్చిన సంగతి తెలిసిందే. అయితే 'ఎన్‌బికె111'లో మాత్రం ఆమె పూర్తి స్థాయి కథానాయికగా, కథను మలుపు తిప్పే కీలక పాత్రలో కనిపించనుందని ఫిల్మ్ నగర్ వర్గాలు చెబుతున్నాయి. యాక్షన్, ఎమోషన్‌ల మేళవింపుగా భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న ఈ చిత్ర షూటింగ్ ఇప్పటికే శరవేగంగా జరుగుతోంది.

## పవర్‌ఫుల్ రోల్‌లో సమంత

మూడేళ్ల విరామం తర్వాత సమంత చేసిన సినిమా 'మా ఇంటి బంగారం'. దాంతో ఈ సినిమాపై అంచనాలు మొదట్నుంచీ భారీగానే ఉన్నాయి. పైగా 'ఓ బేబీ' తర్వాత నందినీరెడ్డి, సమంత కాంబినేషన్‌లో వస్తున్న సినిమా కావడంతో సినిమాపై ఆసక్తి జనాల్లో మెండుగానే ఉన్నది. ఈ సినిమాలో సమంత తొలిసారి యాక్షన్ రోల్ పోషించారు. ప్రచార చిత్రాలకూ, పాటలకు కూడా మంచి స్పందన రావడంతో ఈ సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ప్రేమ వివాహం చేసుకొని, ఓ సంప్రదాయ కుటుంబంలోకి పెద్ద కోడలుగా ఎంట్రీ ఇస్తుంది స్వర్ణ(సమంత). ఇంట్లోకి వచ్చిన నాటి నుంచి అప్పటికే ఇంట్లో ఉన్న చిన్నకోడలు అనసూయ(శ్రీముఖి)తో పోలుస్తూ అంతా ఆమెను చూస్తుంటారు. అనసూయ ఇంటిని చక్కదిద్దటంలో దిట్ట. కానీ స్వర్ణకు మాత్రం ఆ ఇంటి విషయాలు ఏమీ తెలియవు. కానీ ఎలాగైనా పెద్ద కోడలుగా తన స్థానాన్ని సుస్థిరం చేసుకునేందుకు ప్రయత్నాలు మొదలుపెడుతుంది. దీనికి తన చిన్ననాటి స్నేహితురాలు ఆమెకు సహాయం చేస్తుంటుంది. ఈ విధంగా సరదాగా కథ సాగుతూవుంటుంది. మరోవైపు నక్సలైట్ ముసుగులో దుర్మార్గాలకు తెగబడే నీచుడైన గుల్షన్ దేవయ్య జైల్లో శిక్ష అనుభవిస్తుంటాడు. తనకు అనుచరుడి ద్వారా తన సహ నక్సలైట్ అయిన ఝాన్సీ ఆచూకీ తెలుస్తుంది. ఆ ఝాన్సీనే స్వర్ణగా పేరు మార్చుకొని బతుకుతున్నదని తెలుసుకున్న గుల్షన్ దేవయ్య, ఎలాగైనా ఝాన్సీని దక్కించుకునేందుకు జైలు నుంచి పారిపోయి వస్తాడు. ఝాన్సీ వేరే వ్యక్తిని పెళ్లాడిందని తెలుసుకొని రగిలిపోతాడు. ఎలాగైనా ఝాన్సీని, ఆమె కుటుంబాన్నీ నాశనం చేయాలనుకుంటాడు. మరి స్వర్ణ రూపంలో ఉన్న ఝాన్సీ తన కుటుంబాన్ని ఎలా కాపాడుకున్నది? అసలు స్వర్ణలా ఝాన్సీ ఎందుకు మారింది? ఈ స్వర్ణ ఎవరు? ఆమె కథేంటి? ఈ ప్రశ్నలకు సమాధానమే మిగతా కథ. కొంచెం రొటీన్ కథే అయినా 'మా ఇంటి బంగారం' విషయంలో కొత్తగా కనిపించిన విషయం ఏంటంటే.. ఇది లేడీ ఓరియెంటెడ్ సబ్జెక్ట్ కావడమే. ఈ తరహా కథ ఓ హీరోయిన్ చేయడం మాత్రం కొత్తగా ఉన్నది. ఫస్టాఫ్ సినిమా చూస్తున్నంతసేపూ మహేశ్‌బాబు 'అతడు' సినిమా గుర్తొస్తుంది.



## సుమంత్ హీరోగా మహేంద్రగిరి వారాహి

అక్కినేని కంపౌండ్ నుంచి సుమంత్ హీరోగా, ఆధ్యాత్మిక అంశాల నేపథ్యంలో విలక్షణమైన చిత్రాలను తెరకెక్కించే దర్శకుడు సంతోష్ జాగర్లపూడి కాంబినేషన్‌లో వస్తున్న సరికొత్త చిత్రం 'మహేంద్రగిరి వారాహి'. భక్తి, పురాతన నమ్మకాలు, సైన్స్ అండ్ మిస్టరీ చుట్టూ తిరిగే ఈ ఆధ్యాత్మిక సస్పెన్స్ థ్రిల్లర్ అఫీషియల్ టీజర్ విడుదలైన క్రమంలో సోషల్ మీడియాను ఊపేస్తూ, సినిమాపై అంచనాలను అమాంతం పెంచేసింది. మహేంద్రగిరి కొండల బ్యాక్‌డ్రాప్‌లో, వరాహి మాత దివ్య శక్తి చుట్టూ అల్లిన కథతో ఈ సినిమా రూపొందుతోంది. తాజాగా విడుదలైన టీజర్ ఆడియన్స్‌ను సరికొత్త లోకంలోకి తీసుకెళ్లింది. అక్కడ జరిగే కొన్ని అంతుచిక్కని సంఘటనలు, భూగర్భంలో దాగి ఉన్న రహస్యాలు, ప్రకృతి సృష్టించే వింతలు ఈ టీజర్‌లో ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. ప్రతి ఫ్రేమ్‌లోనూ ఒక తెలియని గంభీరమైన వాతావరణాన్ని, హారర్ ఎలిమెంట్స్‌ని దర్శకుడు పర్‌ఫెక్ట్‌గా ఎలివేట్ చేశారు. విజువల్స్ చాలా గ్రాండ్‌గా ఉండటమే కాకుండా, సినిమా కథలో ఏదో ఒక పెద్ద రహస్యమే దాగి ఉందనే క్యూరియాసిటీని ప్రేక్షకుల్లో బలంగా నాటాయి.ఈ సినిమాకు ప్రముఖ సంగీత దర్శకుడు అనూప్ రూబెన్స్ అందించిన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ టీజర్‌కు ప్రాణంగా నిలిచింది. ఆధ్యాత్మిక శ్లోకాలతో పాటు, థ్రిల్లింగ్ సీన్లను నెక్ట్స్ లెవెల్‌కి తీసుకెళ్లేలా ఆయన మ్యూజిక్ అందించారు. ప్రతాప్ ఆర్. కృష్ణా సినిమాటోగ్రఫీ మైండ్ బ్లోయింగ్ అనిపించేలా ఉంది. ప్రస్తుతం ఈ చిత్రానికి సంబంధించిన పోస్ట్ ప్రొడక్షన్ పనులు అన్నపూర్ణ స్టూడియోస్ లో శరవేగంగా జరుగుతున్నాయి.

అక్షరకలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

# విద్యార్థి సమస్యలపై “ఎస్ఎఫ్ఐ” సమరశంఖం

**నల్గొండ కలెక్టరేట్ ఎదుట ధర్నా**

**పాఠశాలలు ప్రారంభమైనా అందని యూనిఫారాలు, పుస్తకాలు**

**కార్పొరేట్ ఫీజుల నియంత్రణకు చట్టం తేవాలి**

**ప్రభుత్వ పాఠశాలల విలీన ప్రతిపాదనను ఉపసంహరించుకోవాలి**

**ఎస్ఎఫ్ఐ కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్**

ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం

రాష్ట్రంలో విద్యా సంవత్సరం ప్రారంభమైనప్పటికీ విద్యార్థులు అనేక సమస్యలతో స్వాగతం పలకాల్సి రావడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని భారత విద్యార్థి ఫెడరేషన్ నల్గొండ జిల్లా కమిటీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. విద్యార్థి లోకం ఎదుర్కొంటున్న పలు సమస్యల పరిష్కారం కోరుతూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సోమవారం నల్గొండ కలెక్టరేట్ ముందు భారీ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ నల్గొండ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు




ఆకారపు నరేష్, ఖమ్మంపాటి శంకర్ మాట్లాడుతూ.. జూన్ 12 నాటికే ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులందరికీ యూనిఫాంలు, పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్ తదితర సౌకర్యాలను అందజేస్తామని ప్రభుత్వం ప్రకటించిందని గుర్తుచేశారు. కానీ, పాఠశాలలు ప్రారంభమై ఇన్ని రోజులవుతున్నా విద్యార్థులకు యూనిఫాంలు పూర్తిస్థాయిలో అందలేదని, పాఠ్యపుస్తకాలలో కూడా కొన్ని టైటిల్స్ మార్కెట్లో అందుబాటులో లేకపోవడం దారుణమన్నారు. ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు విద్యను పూర్తిగా వ్యాపారంగా మార్చేశాయని వారు ధ్వజమెత్తారు. పుస్తకాలు, నోట్‌బుక్స్, బెల్టులు, టైలు, షూలు, సాక్సులు వంటి వస్తువులను తమ వద్దే కొనాలంటూ విద్యార్థులపై బలవంతపు వసూళ్లకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. పాఠశాలలకు ఆకర్షణీయమైన పేర్లు తగిలించి, నర్సరీ స్థాయి నుంచే లక్షలాది రూపాయల ఫీజులను గుంజుతున్నారని ఆరోపించారు. ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల ఫీజులను నియంత్రించేందుకు వెంటనే ప్రత్యేక చట్టాన్ని అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు.

**పాఠశాలల కుదింపు నిర్ణయం వినాశకరం..**

రాష్ట్రంలోని సుమారు 27,000 ప్రభుత్వ పాఠశాలలను 4,000 పాఠశాలలుగా కుదించేందుకు ప్రభుత్వం చేస్తున్న ప్రతిపాదనలు ప్రభుత్వ విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేస్తాయని వారు ఆందోళన వ్యక్తం చేశారు. పాఠశాలల సంఖ్యను తగ్గించకుండా, జనాభా ప్రాతిపదికన కొత్త ప్రభుత్వ పాఠశాలలను ఏర్పాటు చేసి, ఉన్న వాటిని బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు. సమస్యలను పరిష్కరించని పక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా బలమైన, సమరశీల పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర గర్ల్స్ కో-కన్వీనర్ కుంచం కావ్య, రాష్ట్ర కమిటీ సభ్యులు కుర్ర సైదా నాయక్, బుడిగ వెంకటేష్, కోరే రమేష్, ముస్కు రవిందర్, మారుపాక కిరణ్, నల్లబెల్లి జగదీష్, లోహి, ఎం.ఏ. సైఫ్, ప్రణిత్, అదిల్, నవదీప్, సంపత్, వర్షిత్, కార్తీక్ తదితర విద్యార్థి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నల్గొండలో ‘మారుతి సుజుకి విక్టోరిస్ - ఎడ్జ్ ఎడిషన్’ ఘనంగా ఆవిష్కరణ




అక్షరకలం నల్గొండ

నల్గొండలోని ప్రముఖ మారుతి సుజుకి అరేనా డీలర్ ‘పవన్ మోటార్స్’ (చెర్లపల్లి, అద్దంకి బైపాస్ రోడ్) వేదికగా సరికొత్త ‘మారుతి సుజుకి విక్టోరిస్ – ఎడ్జ్ ఎడిషన్’ గ్రాండ్ లాంచ్ కార్యక్రమం సోమవారం ఘనంగా జరిగింది. ఈ ఆవిష్కరణ కార్యక్రమానికి నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రత్యేక అతిథులుగా కార్పొరేటర్లు జానకి గుమ్మల మోహన్ రెడ్డి, బొజ్జ శంకరయ్య, దొడ్డి రమేష్, పేరిక స్వాతి వినాయక్ రాజ్, పవన్ మోటార్స్ మేనేజింగ్ డైరెక్టర్ కోమటిరెడ్డి చంద్ర పవన్ రెడ్డి, సీనియర్ అధికారులు సీసీఓ కందల రవి రెడ్డి, జిఎం నాగమణి పాల్గొన్నారు.

**విక్టోరిస్ ఎడ్జ్ ఎడిషన్ ప్రత్యేకతలు...**

5-స్టార్ సేఫ్టీ రేటింగ్, వేగంగా 1 లక్ష కార్ల అమ్మకాలు, 2026 ‘ఇండియన్ కార్ ఆఫ్ ది ఇయర్’ అవార్డు విజేత. బ్లాక్డ్-అవుట్ స్టైలింగ్, నల్లని క్లాడింగ్ ం సిల్వర్ స్కిడ్ ప్లేట్, 17-అంగుళాల అల్లాయ్ వీల్స్, ఎల్ఈడి డిఆర్ఎల్ ప్రొజెక్టర్ హెడ్‌ల్యాంప్‌లు, డ్యూయల్-టోన్ ఎక్స్టీరియర్, షార్క్ ఫిన్ యాంటెన్నా, రూఫ్ రైల్స్. ?వినియోగదారుల కోసం పవన్ మోటార్స్ వద్ద బుకింగ్స్ ప్రారంభమయ్యాయని, ప్రత్యేక లాంచ్ ఆఫర్లు, టెస్ట్ డ్రైవ్‌లు అందుబాటులో ఉన్నాయని ఎండీ చంద్ర పవన్ రెడ్డి తెలిపారు.

## కార్పొరేట్ పాఠశాలల ఫీజుల దోపిడీపై కఠిన చర్యలు తీసుకోవాలి --- ఎస్ఎఫ్ఐ డిమాండ్




అక్షరకలం నల్గొండ

విద్యను వ్యాపారంగా మారుస్తూ, ఇష్టారాజ్యంగా ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తాళ్ల నాగరాజు డిమాండ్ చేశారు.సోమవారం నల్గొండలోని యుటిఎఫ్ భవనంలో నిర్వహించిన ఎస్ఎఫ్ఐ జిల్లా విస్తృత స్థాయి సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా మాట్లాడారు. బుక్స్, యూనిఫాంల పేరుతో వేల రూపాయలు దండుకుంటూ, ఫీజులు కట్టని విద్యార్థులను మానసిక క్షోభకు గురిచేస్తున్న కార్పొరేట్ పాఠశాలల గుర్తింపును రద్దు చేయాలి. ? ప్రభుత్వ పాఠశాలల్లో మరుగుదొడ్లు వంటి కనీస మౌలిక వసతులను వెంటనే కల్పించాలి. విద్యాసంవత్సరం ప్రారంభమై 10 రోజులు గడుస్తున్నా విద్యార్థులకు పూర్తిస్థాయిలో పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు అందించలేదు. వాటిని వెంటనే పంపిణీ చేయాలి. అధికారుల పర్యవేక్షణ లోపం వల్లే ప్రైవేట్ విద్యాసంస్థలు విచ్చలవిడిగా వ్యవహరిస్తున్నాయని, సమస్యలను తక్షణమే పరిష్కరించకుంటే రాష్ట్రవ్యాప్త ఆందోళనలు చేపడతామని నాగరాజు హెచ్చరించారు. ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆకారపు నరేష్, ఖమ్మంపాటి శంకర్, నాయకులు సైదా నాయక్, కావ్య, రమేష్, వెంకటేష్, రవీందర్, కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బీబీనగర్‌లో ‘ది స్కూల్ ఆఫ్ వండర్ కిడ్స్’ సీబీఎస్ఈ పాఠశాల ప్రారంభం

అక్షరకలం బీబీనగర్

బీబీనగర్ మండల కేంద్రంలోని హారిక హైస్కూల్ కరెస్పాండెంట్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన ‘ది స్కూల్ అఫ్ వండర్ కిడ్స్ ’ ( సీబీఎస్ఈ) పాఠశాలను కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి, బీబీనగర్ సర్పంచ్ పంజాల శ్రీనివాస్ గౌడ్ కలిసి ఘనంగా ప్రారంభించారు. ?ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ గోలి నరేందర్ రెడ్డి, అంజనేయులు శర్మ, ఉపసర్పంచ్ గోలి నరసింహ రెడ్డి, వార్డు సభ్యులు ఆకుల రాజ్యలక్ష్మి-



రవీందర్, కాసుల వరలక్ష్మి-మహేష్ గౌడ్, పంజాల ప్రవీణ్ గౌడ్, దేవరుప్పల పృధ్వీరాజ్, రొడ్డ శ్రీనివాస్, మంగ అశోక్, కట్ట వినోద్, సోమ శివ కుమార్, నెల్లుట్ల శ్రీశైలం, ఆకుల దివ్య-సాయి కుమార్, పిట్టల శ్యామల శ్రీనివాస్ ముదిరాజ్, బుర్రి సుదర్శన్, రవీందర్ రెడ్డి, ఎండీ మెయిన్, ఉప్పలంచి శ్రీకాంత్, సదానంద్ గౌడ్, గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల విధులకు హాజరుకావాల్సిందే

**జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్ స్పష్టీకరణ**

**రేపు జిల్లా ప్రత్యేక అధికారి గౌరవ్ ఉప్పల్ పర్యటన**

**‘ప్రజాపాలన’ నివేదికలతో సిద్ధంగా ఉండాలని ఆదేశం**

ఉమ్మడి నల్లగొండ బ్యూరో అక్షరకలం

ఓటరు జాబితా సమగ్ర సవరణ (సర్ ) లో భాగంగా బిఎల్ఓ, బిఎల్ఓ సూపర్వైజర్లుగా నియమించబడిన వారు తప్పనిసరిగా విధులకు హాజరయ్యేలా చూడాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం అయన కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ప్రజావాణి సందర్భంగా ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. అనంతరం జిల్లా అధికారులతో నిర్వహించిన సమీక్ష సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ శాఖలలో పనిచేస్తున్న



ఉద్యోగులను బిఎల్ఓ, బిఎల్ఓ సూపర్వైజర్ తోపాటు, కొంతమంది అధికారులను కూడా ఓటరు జాబితా సమగ్ర సవరణకు నియమించడం జరిగిందని, వీరందరూ తప్పనిసరిగా ఎన్నికల విధులలో పాల్గొనాలని, ఎవరికి విధుల నుండి మినహాయింపు ఉండదని ఆదేశించారు. ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమం సందర్భంగా జిల్లాలో చేపట్టిన వివిధ కార్యక్రమాల పై సమీక్షించేందుకుగాను ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక జిల్లా ప్రత్యేక అధికారి, ఐఏఎస్ అధికారి గౌరవ్ ఉప్పల్ ఈనెల 24న జిల్లాకు రానున్నారని, అందువల్ల ప్రజా పాలనకు సంబంధించి అధికారులందరూ అందుబాటులో ఉంటూ వారి శాఖ ద్వారా ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక లో చేపట్టిన కార్యక్రమాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ నివేదిక సమర్పించాలన్నారు. అలాగే ఫోటో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయాలని, విజయ గాధలు సమర్పించాలని ఆదేశించారు. మున్సిపల్ కమిషనర్లు కూడా ఈ సమావేశానికి హాజరుకావాలని చెప్పారు. త్వరలోనే రాష్ట్ర ముఖ్యమంత్రి హ్యాం రోడ్ల శంకుస్థాపన నిమిత్తం జిల్లాకు వచ్చే అవకాశం ఉన్నందున వివిధ శాఖల అధికారులు వారి శాఖకు సంబంధించిన నివేదికను వెంటనే సిపిఒ కు సమర్పించాలని, అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను కూడా చేయాలని చెప్పారు. మండల ప్రత్యేక అధికారులు నెలాఖరులోగా టూర్ డైరీలు సమర్పించాలని, హాస్టల్ల తనిఖీతో పాటు, ఆహార భద్రతపై ఏర్పాటు చేసిన కమిటీ సమావేశాల వివరాలను సమర్పించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో పైలెట్ పద్ధతిన చేపట్టిన మిర్యాలగూడ నక్ష కార్యక్రమం పురోగతి, భూసేకరణ, ఇందిరమ్మ ఇండ్ల పై కలెక్టర్ సమీక్షించారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, జెడ్పిసిఈఓ ప్రేమ్ కరణ్ రెడ్డి, గృహ నిర్మాణ శాఖ పీడి రాజ్ కుమార్, ఇతర అధికారులు ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించారు.

# ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణను సద్వినియోగం చేసుకోవాలి....

**- సందేహాలుంటే టోల్ ఫ్రీ 9553866388 కాల్ చేయాలి.....**

**- జిల్లా ఎన్నికల అధికారి ,కలెక్టర్ ప్రతిమాసింగ్....**

మెదక్ /కొల్చారం జూన్ 22(అక్షర క లం):-

జిల్లాలోని అర్హులైన పౌరులందరూ ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని తమ పేర్లను సరిచూసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రతిమా సింగ్ తెలిపారు. సోమవారం ఐడీఓసి కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి ,కలెక్టర్ మాట్లాడుతూ, తప్పులు లేని ఓటర్ల జాబితా రూపకల్పనకు అన్ని వర్గాలు సహకరించాలని సూచించారు. జిల్లాలో ప్రత్యేక సవరణ కార్యక్రమం జూన్ 25 నుండి జూలై 24 వరకు జరుగుతుందని తెలిపారు. బూతు స్థాయి అధికారులు ప్రతి ఇంటిని కనీసం మూడు సార్లు సందర్శించి గృహ గణన పత్రాలను అందజేస్తారని చెప్పారు. ఓటర్లు ఆ పత్రాలను పూరించి తిరిగి సంబంధిత అధికారులకు అందజేయాలని సూచించారు. ఓటర్లు తమ వివరాలను ఇంటర్నెట్ ద్వారా కూడా నమోదు చేసుకోవచ్చని, ఒకవేళ ఇంట్లో లేని పరిస్థితుల్లో ఈ సదుపాయాన్ని వినియోగించుకోవాలని తెలిపారు. అక్టోబర్ 1, 2026 నాటికి 18 సంవత్సరాలు నిండే యువత కొత్త ఓటర్లుగా నమోదు చేసుకోవాలని, ఇందుకు బూతు స్థాయి అధికారుల వద్ద లభించే దరఖాస్తు పత్రాలను వినియోగించాలని సూచించారు. జూలై 31, 2026న ముసాయిదా ఓటర్ల జాబితా విడుదల చేయబడుతుందని, అనంతరం ఆగస్టు 30 వరకు అభ్యంతరాలు, దరఖాస్తులు స్వీకరించబడతాయని తెలిపారు. వచ్చిన అభ్యంతరాలపై విచారణ జరిపి తుది ఓటర్ల జాబితాను అక్టోబర్ 1, 2026న ప్రకటించనున్నట్లు వెల్లడించారు.జిల్లాలో గృహ గణన ప్రక్రియ 84 శాతం పూర్తయిందని తెలిపారు. చిరునామా మార్పులు ఉన్న ఓటర్లు తప్పనిసరిగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.గృహ గణన పత్రాలు అందని వారు లేదా బూతు స్థాయి అధికారుల వివరాల కోసం రాష్ట్ర ఎన్నికల అధికారుల అధికారిక వెబ్సైట్లు సందర్శించవచ్చని, లేదా ఉచిత సహాయ సంఖ్య 1950 ను సంప్రదించవచ్చని తెలిపారు.



అక్షరకలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

# అర్హులకే ఓటు హక్కు.. అనర్హులకు నో చాన్స్ - కలెక్టర్ చంద్రశేఖర్

--ఈ నెల 25 నుంచి ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్)

--- కలెక్టర్ ఆధ్వర్యంలో అఖిలపక్ష సమావేశం

--పారదర్శక ఓటరు జాబితా రూపకల్పనకు సహకరించాలన్న కలెక్టర్

ఉమ్మడి నల్లగొండ బ్యూరో అక్షరకలం



అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో "ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ"(సర్ ) కార్యక్రమం ద్వారా పారదర్శక ఓటరు జాబితాను రూపొందించేందుకు పూర్తి సహకారం అందించాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి బి. చంద్రశేఖర్ కోరారు. సోమవారం "సర్ " పై తన చాంబర్లో నిర్వహించిన అఖిలపక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా ఈనెల 25 నుండి జూలై 24 వరకు బిఎల్ఓ లు ఇంటింటిని సందర్శిస్తున్నారని, ఇందులో భాగంగా ఓటర్లకు ఎన్యుమరేషన్ ఫామ్స్ ఇవ్వడం జరుగుతుందని, ఈ కార్యక్రమం సవ్యంగా నిర్వహించేందుకు రాజకీయ పార్టీలు సహకరించాలని కోరారు .ఈ విషయంలో బిఎల్ఓ లకు బిఎల్ఏలు పూర్తి సహకారం అందించాలని చెప్పారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో భాగంగా ఈనెల 25 నుండి జూలై 24 వరకు బిఎల్ఓల ఇంటింటి సందర్శన ఉంటుందని, జూలై 24న పోలింగ్ కేంద్రాల క్రమబద్ధీకరణ ఉంటాయని, జూలై 31న ముసాయిదా ఓటరు జాబితా ప్రచురించడం జరుగుతుందని, జూలై 31 నుండి ఆగస్టు 30 వరకు ముసాయిదా ఓటరు జాబితా పై అభ్యంతరాల స్వీకరణ ఉంటుందని, జూలై 31 నుండి సెప్టెంబర్ 28 వరకు అభ్యంతరాల పరిష్కారం ఉంటుందని, తుది ఓటరు జాబితాను 1 అక్టోబర్ 2026న ప్రచురించనున్నట్లు ఆయన వెల్లడించారు. జిల్లాలో ఓటర్ల మ్యాపింగ్ తర్వాత 1316063 మంది ఓటర్లను మ్యాపింగ్ చేసినట్లు ఆయన వెల్లడించారు. బి ఎల్ వో లు ఇంటింటి సందర్శన సందర్భంగా ప్రతి ఓటర్ కు రెండు ఎన్యూమరేషన్ ఫారాలు ఇవ్వడం జరుగుతుందని, ఒకటి బిఎల్ఓ దగ్గర ఉంటుందని, మరొకటి ఓటర్ కు ఇస్తారని, ఓటర్లు ప్రత్యక్షంగా ఎన్యూమరేషన్ ఫామ్ లో వివరాలను ఇవ్వలేకపోతే ఓటర్ పోర్టల్ ద్వారా కూడా వివరాలను సమర్పించవచ్చని కలెక్టర్ వెల్లడించారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు ఓటర్లు ఎన్యుమరేషన్ ఫారం తీసుకో లేకపోయినా, లేదా సమర్పించలేకపోయినా పొరపాటున లెక్కించకపోయిన, లేదా జాబితాలోకి రాకపోయినా గుర్తించి వారు జాబితాలో నమోదయ్యేలా సహకరించాలని కోరారు. ప్రత్యేకించి బిఎల్వోలు, బిఎల్ఓ సూపర్వైజర్లు, నియమించబడిన అధికారులు నెల రోజులపాటు క్షేత్రస్థాయిలోనే ఉంటారని, వారికి సమాచారం అందించాలని చెప్పారు. సర్ లో భాగంగా జిల్లా కలెక్టర్ కార్యాలయం తో పాటు, అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రాలు ,మండల తహసిల్దార్ కార్యాలయాల్లో కూడా హెల్ప్ డెస్క్ లను ఏర్పాటు చేసినట్లు ఆయన వెల్లడించారు. ఎన్నికల సంఘం నియమ నిబంధనలు ప్రకారమే సర్ కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందని, ఎవరు ఎలాంటి అపోహలు చెందాల్సిన అవసరం లేదని, స్థానికంగా నివాసం ఉన్నచోట ఓటు హక్కును వినియోగించుకోవచ్చని, ఈ విషయం బిఎల్ఏ ల ద్వారా ప్రజలకు తెలియజేయాలని ఆయన కోరారు. ఒక వ్యక్తికి రెండుచోట్ల ఓటు హక్కు లేకుండా, అలాగే చనిపోయిన వారు, శాశ్వతంగా చిరునామా మారిన వారి వంటి వాటిని తీసి వేసి పారదర్శకమైన ఓటరు జాబితా రూపొందించడంలో భాగంగానే సర్ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని అన్నారు. అర్హత ఉన్న ప్రతి ఓటరు జాబితాలో ఉండాలని, అదేవిధంగా అనర్హులు జాబితాలోకి రాకూడదని ఆయన వెల్లడించారు. బిఎల్ఏలు ప్రజా ప్రతినిధులు, ఎన్ఎస్ఎస్, ఎన్సిసి వాలంటీర్ల సహకారాన్ని కూడా తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ వెల్లడించారు. సర్ కు సంబంధించి మీడియాలో వచ్చే వార్త కథనాలను ఎప్పటికప్పుడు మానిటర్ చేసేందుకు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మీడియా మానిటరింగ్ సెంటర్ ను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ నెల 25 నుండి 28 వరకు ఎన్యూమరేషన్ ఫామ్స్ పంపిణీ ఉంటుందని, అందువల్ల రాజకీయ పార్టీల ప్రతినిధులు ఈ విషయాన్ని అత్యంత ప్రాముఖ్యంగా తీసుకొని అందరికీ ఫార్మ్స్ చేరే విధంగా చూడాలన్నారు. ఈ విడత ఎన్నికల సంఘం ఆదేశం మేరకు ప్రతి 1200 మంది ఓటర్లకు ఒక పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. అందువల్ల ఓటర్లందరూ ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వచ్చే బీఎల్ఓ లకు పూర్తి సమాచారాన్ని ఫామ్ ద్వారా అందించాలని, ఈ విషయంపై విస్తృత ప్రచారం కల్పించాలని ఆయన కోరారు. బిఎల్ఏలు వారికి జారీ చేసిన గుర్తింపు కార్డులను ధరించి ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో సహకరించాలని కోరారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, బీఎస్పీ నుండి భాషపాక శివ, బిజెపి నుండి పి. లింగస్వామి, సిపిఎం నుండి నర్సిరెడ్డి, బిఆర్ఎస్ నుండి పిచ్చయ్య, ఏఏపి పార్టీ తరపున అద్దంకి రవి, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు కృష్ణమూర్తి, తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

## కాంగ్రెస్ పార్టీ మండల, టౌన్ అధ్యక్షుల నియామకం --- టీపీసీసీ ఉత్తర్వులు

అక్షరకలం దేవరకొండ



TELANGANA PRADESH CONGRESS COMMITTEE
Gandhi Bhavan, Nampally, Hyderabad

B. MAHESH KUMAR GOUD M.L.C.
President

ORDER

| Sl. No. | Name of the Mandal / Town | Name of the President |
|---|---|---|
| 1 | Chinthapalli | Jetavath Hari Naik |
| 2 | Chandampeta | Dondeti Malla Reddy |
| 3 | Gundlapalli | Muthyala Shashidhar Reddy |
| 4 | Gudipalli | Mavilla Laxmi Narayana Yadav |
| 5 | Kondamallepalli | Kasarla Venkateshwarlu |
| 6 | Neredugommu | Vanukunavath Bikku Naik |
| 7 | Pa Pally | Nermati Sathyanarayana Reddy |
| 8 | Devarakonda Town | Md Raise |
| 9 | Devarakonda Rural | Marupakala Suresh Goud |

(B. MAHESH KUMAR GOUD, MLC)
President, Telangana Pradesh Congress Committee

నల్గొండ జిల్లా దేవరకొండ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని వివిధ మండలాలు, టౌన్ కమిటీలకు నూతన అధ్యక్షులను నియమిస్తూ తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) కీలక ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ బి. మహేష్ కుమార్ గౌడ్ అధికారికంగా ఉత్తర్వులపై సంతకం చేశారు. నల్గొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షుడు పున్నా కైలాష్ నేతతో సంప్రదించిన అనంతరం, దేవరకొండ నియోజకవర్గంలోని 9 ప్రాంతాలకు సంబంధించిన నూతన అధ్యక్షుల నియామక ప్రతిపాదనలను టీపీసీసీ ఆమోదించింది. ఈ నియామకాలు తక్షణమే అమలులోకి వస్తాయని పార్టీ ప్రకటించింది.

-- అధ్యక్షుల వివరాలు ఇలా ఉన్నాయి..

చింతపల్లి మండలం: జెతావత్ హరి నాయక్
చందంపేట మండలం: దొండేటి మల్లారెడ్డి
గుండ్లపల్లి మండలం: ముత్యాల శశిధర్ రెడ్డి
గుడిపల్లి మండలం: మావిళ్ల లక్ష్మీనారాయణ యాదవ్
కొండమల్లేపల్లి మండలం: కాసర్ల వెంకటేశ్వర్లు
నేరడుగొమ్ము మండలం: వానుకునావత్ బిక్కు నాయక్,పీఏ పల్లి మండలం: నేర్మటి సత్యనారాయణ రెడ్డి, దేవరకొండ టౌన్: ఎండి. రయీస్ దేవరకొండ రూరల్: మారుపాకల సురేష్ గౌడ్ ఈ సందర్భంగా టీపీసీసీ అధ్యక్షుడు బి. మహేష్ కుమార్ గౌడ్ నూతన అధ్యక్షులకు దిశానిర్దేశం చేశారు. కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయి (గ్రాస్-రూట్) నుండి మరింత బలోపేతం చేసేందుకు, సంస్థాగత నిర్మాణాన్ని పటిష్టం చేసేందుకు శాయశక్తులా కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. దేవరకొండ నియోజకవర్గంలో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన నాయకులకు స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పెద్ద ఎత్తున శుభాకాంక్షలు తెలుపుతున్నారు.

## నార్కట్‌పల్లి పోలీసుల సేవా నిరతికి డీజీపీ ఫిదా

అక్షరకలం నకిరేకల్ నియోజకవర్గం




నల్లగొండ జిల్లా నార్కట్‌పల్లి పోలీసులు మానవత్వాన్ని చాటుకుంటూ ఆదివారం నీట్ పరీక్ష రాసేందుకు వెళ్తున్న విద్యార్థులకు అండగా నిలిచారు. పరీక్షా కేంద్రాలకు సమయానికి చేరుకోలేని విద్యార్థులను తమ పోలీసు వాహనాలపై చేర్చి సహాయం చేశారు. దీంతో పలువురు విద్యార్థులు సమయానికి పరీక్ష కేంద్రాలకు చేరుకుని పరీక్ష రాయగలిగారు. నార్కట్‌పల్లి పోలీసుల ఈ సేవలకు సంబంధించిన వీడియోను నల్లగొండకు చెందిన డాక్టర్ జయప్రకాశ్ రెడ్డి సోషల్ మీడియా వేదిక ఎక్స్‌లో తెలంగాణ డీజీపీ సీవీ ఆనంద్‌కు ట్యాగ్ చేశారు. వీడియోను వీక్షించిన డీజీపీ సీవీ ఆనంద్ స్పందిస్తూ, విద్యార్థుల భవిష్యత్తు కోసం అంకితభావంతో పనిచేసిన పోలీసులను అభినందించారు. "వీరు అవార్డుకు అర్హులు" అంటూ ఎక్స్ వేదికగా ప్రశంసలు కురిపించారు. డీజీపీ అభినందనలతో నార్కట్‌పల్లి పోలీసుల సేవలు రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారాయి. విద్యార్థుల భవిష్యత్తు కోసం బాధ్యతగా వ్యవహరించిన పోలీసులపై ప్రజలు ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు.

## చిట్యాల మండలంలో బీఎల్ఓలకు శిక్షణ



అక్షరకలం చిట్యాల,

నల్గొండ జిల్లా చిట్యాల మండల పరిధిలోని బూత్ స్థాయి అధికారులకు ప్రత్యేక శిక్షణా కార్యక్రమం నిర్వహించినట్లు తహసీల్దార్ ఒక ప్రకటనలో తెలిపారు. చిట్యాల మండల కేంద్రంలో నిర్వహించిన ఈ శిక్షణలో ఓటర్ల జాబితా ప్రత్యేక సంక్షిప్త సవరణ ప్రక్రియపై అధికారులకు పూర్తి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా శిక్షణ పూర్తి చేసుకున్న బీఎల్ఓలకు ఎన్యూమరేషన్ ఫారాలు ఇతర అవసరమైన మెటీరియల్‌ను పంపిణీ చేశారు. ?ఇంటింటి సర్వే షెడ్యూల్ ప్రకారం జూన్ 25 నుండి బీఎల్ఓలు మండల వ్యాప్తంగా ఇంటింటి సర్వే ప్రారంభించనున్నారు. చిట్యాల ?మండలంలో ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను అత్యంత పారదర్శకంగా, విజయవంతంగా పూర్తి చేయాలని ఈ సందర్భంగా ఉన్నతాధికారులు సిబ్బందిని ఆదేశించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్ సుధాకర్ రెడ్డి, మండలంలోని బీఎల్ఓలు, బీఎల్ఓ సూపర్‌వైజర్లు మరియు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## అంతర్జాతీయ డ్రగ్స్ వ్యతిరేక దినోత్సవ అవగాహన కార్యక్రమం

అక్షరకలం బీబీనగర్

అంతర్జాతీయ డ్రగ్స్ వ్యతిరేక దినోత్సవం" (జూన్ 26) పురస్కరించుకొని, మాదకద్రవ్యాల రహిత సమాజ స్థాపనే లక్ష్యంగా 'ఈగల్ ఫోర్స్ తెలంగాణ' ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బీబీనగర్ సర్పంచ్ పంజాల శ్రీనివాస్ గౌడ్ గారు పాల్గొని, డ్రగ్స్ మహమ్మారిపై ప్రజలకు అవగాహన కల్పించారు. ?సిఐ ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ "డ్రగ్స్ రహిత తెలంగాణ మన అందరి ధ్యేయం" అని, యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటూ భవిష్యత్తును బంగారుమయం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఎస్సై రమేష్ డ్రగ్స్ వల్ల కుటుంబాలు విచ్ఛిన్నమవుతాయని, "సే నో టూ డ్రగ్స్, సే ఎస్ టూ లైఫ్ " అనే నినాదంతో ప్రతి ఒక్కరూ ఆరోగ్యకరమైన జీవితాన్ని ఎంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ నర్సింహా రెడ్డి, ఆకుల రవి, కాసుల మహేష్, ప్రవీణ్, సోమ శివ, అశోక్, నెల్లుట్ల శ్రీశైలం, సుదర్శన్, రొడ్డ శ్రీను, ఉప్పలంచి శ్రీకాంత్, సదానంద్ తదితరులు పాల్గొన్నారు.



## నేటి నుంచి జిల్లాల్లో 'విత్తన మేళా'.. సన్న రకాలపై బోనస్

140 రైతు వేదికల్లో విస్తృత ఏర్పాట్లు

జిల్లా వ్యవసాయ అధికారి వినోద్ కుమార్ వెల్లడి

ఉమ్మడి నల్లగొండ బ్యూరో అక్షరకలం

నల్గొండ జిల్లాలోని రైతాంగానికి మేలైన, నాణ్యమైన విత్తనాలను స్థానికంగానే అందుబాటులో ఉంచేందుకు వ్యవసాయ శాఖ భారీ ఏర్పాట్లు చేస్తోంది. ఈ నెల 23 నుండి 30 వరకు జిల్లా వ్యాప్తంగా ఉన్న 140 రైతు వేదికలలో ప్రతిష్టాత్మకంగా 'విత్తన మేళా' నిర్వహించనున్నట్లు జిల్లా వ్యవసాయ అధికారి వి. వినోద్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. అంతర్జాతీయంగా మంచి డిమాండ్ ఉన్న, వినియోగదారులు ఎక్కువగా ఇష్టపడే, తక్కువ కాలపరిమితి గల నాణ్యమైన సన్న రకం వరి వంగడాలను రైతులకు పరిచయం చేయడం. పప్పు ధాన్యాలు, నూనె గింజల విత్తనాలను రైతుల చెంతకే (గ్రామాల్లోనే) చేర్చడం. రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించి, విప్లవాత్మక 'నానో యూరియా' వినియోగాన్ని పెంచడం.

బోనస్ విత్తనాలు ఇవే..

ఈ విత్తన మేళాలో భాగంగా జిల్లాలోని ప్రైవేట్ విత్తన వ్యాపారులు తాము ఎంపిక చేసుకున్న రైతు వేదికల వద్ద అందుబాటులో ఉంటారు. ప్రభుత్వం ప్రత్యేకంగా ప్రోత్సహిస్తున్న 7 రకాల వరి విత్తనాలను వీరు రైతులకు విక్రయిస్తారు. ముఖ్యంగా ఈ 7 రకాలకు ప్రభుత్వం బోనస్ ఇవ్వడానికి సిద్ధంగా ఉందని అధికారులు తెలిపారు. ఆ రకాలు:?బి. పి. టి 5204, ఆర్.ఎన్.ఆర్ 15048,
?హెచ్.ఎమ్.టి సోనా,
?కె.ఎన్.ఎమ్ 1638, ?కె.ఎ.న్.ఎమ్ 7715,
?డబ్ల్యూ.జి.ఎల్ 44, జై శ్రీరామ్.

ప్రస్తుతం నెలకొన్న ఎల్ నీనో పరిస్థితుల దృష్ట్యా ఇవి స్వల్పకాలిక (తక్కువ రోజుల్లో పండే) రకాలు కావడం వల్ల, పంట త్వరగా చేతికి వచ్చి రైతులకు నష్టభయం తగ్గుతుందని వ్యవసాయ అధికారి వివరించారు.

పంట మార్పిడిపై ప్రత్యేక దృష్టి..

కేవలం వరి మాత్రమే కాకుండా, భూసారాన్ని రక్షించే పంట మార్పిడి విధానాన్ని ప్రోత్సహించేందుకు ఈ మేళాలో పలు రకాల విత్తనాలను అందుబాటులో ఉంచుతున్నారు. కంది, పెసర, మినుములు నువ్వులు, వివిధ రకాల కూరగాయల విత్తనాలు -నానో యూరియాపై అవగాహన...

సాధారణ యూరియా వాడకాన్ని తగ్గించి, సమర్థవంతంగా పనిచేసే నానో యూరియా వైపు రైతులను మళ్లించడమే ఈ మేళా ప్రధాన లక్ష్యాలలో ఒకటి. ఇందుకోసం రైతు వేదికలను ఒక వేదికగా (ప్లాట్‌ఫార్మ్‌గా) వాడుకుని, రైతులకు ప్రత్యేక అవగాహన కల్పించడంతో పాటు నానో యూరియా బాటిళ్లను కూడా అక్కడే అందుబాటులో ఉంచేందుకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు వి. వినోద్ కుమార్ స్పష్టం చేశారు. జిల్లాలోని రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## చండూరు కాంగ్రెస్ నూతన సారథులు వీరే

మండల అధ్యక్షుడిగా సాగర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడిగా మల్లేష్ నియామకం

అక్షరకలం, చండూరు





చండూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా మేకల సాగర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడిగా ఐతరాజు మల్లేష్ నియమితులైనట్లు నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ పున్న కైలాస్ నేత అధికారికంగా ప్రకటించారు. తమకు ఈ కీలక బాధ్యతలు అప్పగించిన జిల్లా అధ్యక్షుడు పున్న కైలాస్ నేతతో పాటు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి, తమ ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికీ నూతన అధ్యక్షులు సాగర్ రెడ్డి, మల్లేష్ సంయుక్తంగా కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతానికి, ప్రజా సమస్యల పరిష్కారానికి తమ శాయశక్తులా కృషి చేస్తామని, నాయకత్వం తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని ఈ సందర్భంగా వారు ధీమా వ్యక్తం చేశారు.

## అర్హులైనవారికిప్రభుత్వపథకాలుచేరాలి. సబ్ కలెక్టర్.మ్రినాల్ శ్రేష్ట,

అక్షర కలం / భద్రాచలం



ప్రజావాణికార్యక్రమంలోదరఖాస్తులుచే ✓ుకున్నప్రజలకుసంబంధితఅధికారులువారిసమస్యలనువెంటనేపరిష్కరించేవిధంగాచర్యలుతీసుకోవాలని,ప్రజలు వారికిసంబంధించినవివిధసమస్యలగురించినేరుగాప్రజావాణిలోవిన్నవించుకోవాలనిభద్రాచ ✓లంసబ్.కలెక్టర్.మ్రినాల్ శ్రేష్ట,అన్నారు.

సోమవారం నాడు సబ్ కలెక్టర్ కార్యాలయంలోనిసమావేశమందిం ✓ంలోనిర్వహించినప్రజావాణికార్యక్రమంలో వివిధ అధికారులసమక్షంలో ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించి సంబంధిత అధికారులకు పంపుతూ దరఖాస్తుదారులుకోరినవిధంగాఅర్హులైన వారికి ప్రభుత్వసంక్షేమపథకాలు అందించే విధంగా చర్యలతో పాటు రెవెన్యూకుసంబంధించినసమస్యలు,భూ సమస్యలు,వ్యక్తిగతసమస్యలు నిరుద్యోగులకు సంబంధించిన వినతి పత్రాలను వెంటనే పరిష్కరించేలా సంబంధితఅధికారులుచర్యలుతీసుకోవాలని ఆయన అన్నారు.ఇందులో ముఖ్యంగా రెవిన్యూ సమస్యలు, పింఛన్లు,వివిధ సంక్షేమ పథకాలతో నిరుద్యోగులు వారికి సంబంధించిన సమస్యల గురించి పరిష్కరించాలని అలాగేపలురకాలసమస్యలపైప్రజలు అర్జీలుపెట్టుకున్నారనిఆయనఅన్నారు.ప్రజావాణిలో స్వీకరించిన పలు దరఖాస్తులను పరిశీలించి ఆన్లైన్ చేసిసంబంధితడివిజన్అధికారులకు పంపుతూ,ప్రతిఫిర్యాదుపైసంబంధిత శాకాధిపతులు వ్యక్తిగత పర్యవేక్షణ చేసి, నిర్ణీత గడువులో పరిష్కారం జరిగేలాచర్యలుచేపట్టాలని,పెండింగ్ లేకుండా చూసుకోవాలని ఆయన అన్నారు.ఈకార్యక్రమంలోభద్రాచలం తాసిల్దార్ తోట రవికుమార్,ఆర్ అండ్ బి డి ఈ సతీష్,మరియు భద్రాచలం డివిజన్ పరిధిలోని తదితరులు పాల్గొన్నారు.

## కొణిజర్ల పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా సందర్శించిన పోలీస్ కమిషనర్

అక్షర కలం/ కొనిజర్ల:

కొణిజర్ల పోలీస్ స్టేషన్ ను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సోమవారం ఆకస్మికంగా సందర్శించారు. పోలీస్ స్టేషన్ కు చేరుకున్న పోలీస్ కమిషనర్ ముందుగా పోలీస్ స్టేషన్ కు వచ్చిన బాధిత ఫిర్యాదుదారులతో మాట్లాడారు. అనంతరం స్టేషన్ నిర్వహణ, పోలీసుల పనితీరు, విచారణ నివేదికలు, జనరల్ డైరీ రికార్డులను, సీజ్ చేసిన వాహనాలు, పరిసరాలను పరిశీలించారు. సెక్టర్ పోలీస్ ఆఫీసర్లతో మాట్లాడారు. నిఘా వ్యవస్థను బలోపేతం చేసేందుకు సీసీటీవీ కెమెరాల ఏర్పాటుపై ప్రజలలో అవగాహన పెంపొందించాలన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదు అయిన కేసులు, డయల్ 100 కాల్స్ ప్రతిస్పందన సమయం, పెండింగ్ కేసులు పరిశీలించారు. విధిగా స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తూ.. వాహనాల తనిఖీలు ముమ్మరం చేయాలని అన్నారు.



# ప్రభుత్వ విద్యాసంస్థల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్య

వనపర్తి జూన్ 21 ప్రతినిధి అక్షర కలం వై రమేష్,

సోమవారం జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి నాగవరం శివారులోని కేంద్ర విద్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పాఠశాలలోని తరగతి గదులు, విద్యార్థులకు అందిస్తున్న సౌకర్యాలు, మౌలిక వసతులను పరిశీలించారు. పాఠశాలలో ఫర్నిచర్, ఇతర అవసరాలపై ప్రిన్సిపాల్‌ను అడిగి వివరాలు తెలుసుకున్నారు. అదనపు సౌకర్యాలు లేదా అవసరాలు ఉంటే జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈఓ) ద్వారా ప్రతిపాదనలు పంపించాలని సూచించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు అన్ని రకాల సౌకర్యాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని పాఠశాల సిబ్బందికి సూచించారు. కేజీబీవీ లో డిజిటల్ తరగతి గది పరిశీలించిన మఠ్రికుంట లోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించిన అక్కడ హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్‌ఆర్) నిధుల (రూ. 9 లక్షల) ద్వారా ఏర్పాటు చేసిన డిజిటల్ తరగతి గదిని పరిశీలించారు. త్వరలోనే ఈ



డిజిటల్ క్లాస్ రూమ్ ను ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేయాలన్నారు. జిల్లాలోని వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు సహకారంతో మొత్తం 16 డిజిటల్ తరగతి గదులు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా ప్రభుత్వం విద్యార్థులకు పంపిణీ చేయడానికి సరఫరా చేసిన పాఠ్యపుస్తకాలను పరిశీలించారు. పుస్తకాల పంపిణీ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేసి ప్రతి విద్యార్థికి సమయానికి అందేలా చూడాలని సిబ్బందికి ఆదేశించారు. ఇంటర్మీడియట్ విద్యార్థుల అభ్యాసాన్ని మరింత మెరుగుపరిచేందుకు ఖాన్ అకాడమీ, ఫిజిక్స్ వాలా వంటి డిజిటల్ విద్యా వేదికలను సమర్థవంతంగా వినియోగించాలని ఉపాధ్యాయులు, సిబ్బందికి సూచించారు. ఈ వనరులను ఉపయోగించడం ద్వారా విద్యార్థులు ఆయా సబ్జెక్టుల్లో మెరుగైన అవగాహనతో పాటు మంచి మార్కులు సాధించే అవకాశం ఉంటుందని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలో విద్యార్థుల నైపుణ్యాభివృద్ధి, నాణ్యమైన విద్య అందించేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపడుతున్నట్లు కలెక్టర్ తెలిపారు. జెడ్పి సీఈవో యాదయ్య, ఎల్ డి ఎం శివకుమార్, ఇతర విద్యాశాఖ అధికారులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## మాదక ద్రవ్యాలను నివారించడంలో అవగాహన



వనపర్తి జూన్ 21 ప్రతినిధి అక్షర కలం వై రమేష్,

సోమవారం ఐ.డి.ఓ.సి ప్రజావాణి హాల్లో మాదకద్రవ్యాల నియంత్రణ జిల్లా స్థాయి కమిటీ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మాదక ద్రవ్యాలను నివారించడంలో భాగంగా ప్రజలలో అవగాహన కల్పించేందుకు 26న నషా ముక్త్ భారత్ కింద అవగాహన కార్యక్రమాలను చేపట్టడం జరుగుతున్నదని, ఇందులో భాగంగా 22 నుండి 26 వరకు జిల్లాలో పోలీస్ శాఖ తరపున వివిధ కార్యక్రమాలను నిర్వహిఅంటున్నట్లు చెప్పారు. ముఖ్యంగా విద్యాసంస్థలలో అవగాహన కార్యక్రమాలు చేపడతారని, 26న 2కె రన్ ను నిర్వహించనున్నట్లు చెప్పారు. వారం రోజులపాటు నిర్వహించే ఈ మాదక ద్రవ్య వ్యతిరేక వారోత్సవంలో ప్రజాప్రతినిధులు, ప్రజలను భాగస్వామ్యం చేసి విజయవంతం చేయాలన్నారు. జిల్లాలో మత్తుపదార్థాల నివారణలో భాగంగా పాఠశాలలు, కళాశాలలో విద్యార్థులు మత్తుమందుల బారిన పడకుండా అన్ని పాఠశాల ,కళాశాల కమిటీలు చురుకుగా పనిచేయాలని, ఎక్కడైనా మత్తు పదార్థాలు వినియోగిస్తున్నట్లయితే తమ దృష్టికి తేవాలని కోరారు. అలాగే విద్యా సంస్థలకు వంద మీటర్ల పరిధిలో పాన్ ,గుట్కా తదితర షాపులు లేకుండా చూడాలని ఆదేశించారు. ఎవరైనా మాదకద్రవ్యాలకు అలవాటు పడ్డట్టయితే వారిని గుర్తించి తక్షణమే సమాచారం ఇచ్చి డి అడిక్షన్ సెంటర్ కు పంపించాలన్నారు. డీఎస్పీ బాలాజీ నాయక్ మాట్లాడుతూ ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా మాదక ద్రవ్యాల నిర్మూలన పై అనేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ నెల 22 నుండి 26 వరకు మాదక ద్రవ్యాల నిర్మూలన పై కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అనంతరం డీఎస్పీ బాలాజీ నాయక్ మాదక ద్రవ్యాల నిర్మూలన పై ప్రతిజ్ఞ చేయించారు. ఫ్లెక్సీ పై అధికారుల సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఎన్ ఖీమ్య నాయక్, అదనపు కలెక్టర్ రెవెన్యూ వినోద్ కుమార్, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. సాయినాథ్ రెడ్డి ,డి.ఆర్వో సూర్యప్రకాష్, జిల్లా సంక్షేమ అధికారి సుధారాణి, జిల్లా అధికారులు తదితరులు సమావేశానికి హాజరయ్యారు.

## జూదం వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలపై ఉక్కుపాదం......

- జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు....
- నర్సంపల్లి శివారులో బొమ్మ--బొరుసు పై టాస్క్ ఫోర్స్ పోలీస్ల దాడి....
- ఐదుగురు అరెస్ట్.. రూ.20,796 నగదు, 6 సెల్‌ఫోన్లు స్వాధీనం....



మెదక్ /కొల్చారం జూన్ 22 (అక్షరకలం):-

నర్సింగి మండలం నర్సంపల్లి గ్రామ శివారులో బొమ్మ--బొరుసు జూదం నిర్వహిస్తున్నారన్న విశ్వసనీయ సమాచారం మేరకు మెదక్ జిల్లా టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడి నిర్వహించి ఐదుగురిని అదుపులోకి తీసుకున్నట్లు జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు తెలిపారు. అరెస్టు చేసిన వారిలో కుమ్మరి లింగం, శ్రీరామ్ సతీష్, పెంజర్ల రాజేందర్, దేవసోత్ దశరథ్, చాకలి వెంకటేష్ ఉన్నారు. వారి వద్ద నుంచి రూ.20,796 నగదుతో పాటు 6 సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ కేసులో నవీన్ రెడ్డి, గుగులోత్ రాజ్ నాయక్ పరారీలో ఉన్నారని వెల్లడించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, జిల్లాలో జూదం, పేకాట, బొమ్మ--బొరుసు, కోడిపందేలు వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలను ఏమాత్రం ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. ఇటువంటి కార్యకలాపాలకు పాల్పడే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లాలో ఎక్కడైనా జూదం లేదా ఇతర చట్టవిరుద్ధ కార్యకలాపాలు జరుగుతున్నట్లు సమాచారం ఉంటే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు తెలియజేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని ఎస్పీ తెలిపారు.

## అర్హులైన పౌరులందరినీ సర్ లో భాగస్వామ్యం చేయాలి.... - జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్....

మెదక్ /కొల్చారం జూన్ 22(అక్షర కలం):-

జిల్లాలో అర్హులైన పౌరులందరూ ఈ ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) కార్యక్రమాశీ లో భాగస్వామ్యం చేయాలని, ఓటరు జాబితాలో తమ పేరును సరిచూసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రతిమా సింగ్ తెలిపారు. ఓటరు జాబితా సవరణ కార్యక్రమంపై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ, తప్పులు లేని ఓటరు జాబితా రూపొందించేందుకు అందరూ సహకరించాలని సూచించారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమం ఈ నెల జూన్ 25 నుండి జూలై 24 వరకు జరుగుతుందని తెలిపారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలు ప్రతి పోలింగ్ బూత్ కేంద్రానికి ఒక బూత్ ప్రతినిధిని నియమించి వివరాలుఅందించాలన్నారు. బూత్ స్థాయి అధికారులు ( బిఎల్ఓ లు) ఇంటింటికి వెళ్లి సర్వే నిర్వహిస్తారని, అర్హులైన ప్రతి ఒక్కరూ వారికి అవసరమైన వివరాలు అందించాలని కోరారు. ఓటరు జాబితాలో పేరు చేర్చడం, తొలగించడం, సవరణలు చేయడం వంటి సేవలను ష్ట్రజూం ://ఓటర్స్ .వఙఱ.ౖశీఙ.ఱఅ?? వెబ్‌సైట్ ద్వారా లేదా ఆన్‌లైన్‌లో కూడా చేసుకోవచ్చని తెలిపారు. అలాగే ఓటరు హెల్ప్‌లైన్ యాప్ ద్వారా కూడా దరఖాస్తులు చేసుకోవచ్చన్నారు.



## భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి : రూరల్ ఏసీపీ




అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:

యువత గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, వాటి వినియోగం వ్యక్తి గత జీవితంతో పాటు కుటుంబం, సమాజంపై కూడా తీవ్ర ప్రభావం చూపుతుందని ఖమ్మం రూరల్ ఏసీపీ తిరుపతి రెడ్డి అన్నారు. తిరుమలాయపాలెం పోలీసుల ఆధ్వర్యంలో స్థానిక పాఠశాలలో ఏర్పాటు చేసిన యాంటీ డ్రగ్ అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న రూరల్ ఏసీపీ మాట్లాడుతూ.. విద్యార్థులు తమ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండడంతో పాటు ఇతరులను కూడా అప్ర మత్తం చేయాలని సూచించారు. మాదకద్రవ్యాల నిర్మూలనకు పోలీసులు కట్టుబడి ఉన్నారని, మత్తు పదార్థాల అక్రమ రవాణా, విక్రయాలు, వినియోగంపై ప్రజలు సమాచారం అందించి పోలీసులకు సహకరించాలని కోరారు. మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్పప రిణామాలపై విద్యార్థులు, ప్రజలకు కూడా విస్తృతంగా అవగాహన కల్పించే కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు.

## ఇసుక మాఫియా అక్రమాలకు బలైన నిండు ప్రాణం.....

### అంబులెన్స్‌కు సైతం దారి ఇవ్వకుండా రహదారిపై అడ్డంగా నిలిపిన లారీలు...

### భుజంపై రోగిని మోసుకెళ్లిన కుటుంబ సభ్యులు ...

అక్షర కలం/ పినపాక.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం సాంబాయిగూడెం నుండి రామానుజవరం వరకు ప్రధాన రహదారి కి ఇరువైపుల అడ్డంగా నిలిపిన ఇసుక లారీల తో వాహన దారులు భయకంపితులైతున్నారు. అటువైపు నుంచి ప్రయాణించాలంటేనే ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకొని వెళ్లాలి. దాదాపు రెండు మూడు గంటల సేపు ట్రాఫిక్ తగ్గకపోవడంతో అదే మార్గంలో మణుగూరు మండలం దమ్మక్కపేట గ్రామంలో పురుగుల మందు తాగిన వంశీ(35) అనే వ్యక్తిని



ఆసుపత్రికి తరలిస్తుండగా, కనీసం అంబులెన్స్‌కు కూడా దారి ఇవ్వని ఇసుక లారీ డ్రైవర్ల కారణంగా అంబులెన్స్ కదలకపోవడంతో గత్యంతరం లేక స్థానికులు భుజంపై మోసుకుని వెళ్ళే సరికి మందు సేవించిన వంశీ అనే యువకుడు ప్రాణాలు కోల్పోయిన పరిస్థితి ఏర్పడింది. అయినా ఆసుపత్రికి తీసుకువచ్చిన వంశీని వైద్యులు పరీక్షించి అరగంట ముందు తీసుకొస్తే బతికేవాడని అని వైద్యులు తెలిపిన సమాచారం అక్కడివారిని ఆవేదనకు గురి చేసింది. దీంతో ఇసుక లారీలు రోడ్డును బ్లాక్ చేయడంతోనే వంశీ మృతి చెందాడని కుటుంబ సభ్యులు బోరున విలపించారు. ఒక నిండు ప్రాణం బలి కావడానికి ఇసుక లారీల అంతరాయమే కారణమని అక్కడివారు ఇసుక కాంట్రాక్టర్లపై మండిపడ్డారు.

## నేడు జరగనున్న సింగరేణి పరిరక్షణ సదస్సుకు కొత్తగూడెం క్లబ్ కు తరలిరండి.----- ఇల్లందు ఏరియా టీబీజీకేఎస్ ఉపాధ్యక్షులు మహమ్మద్ జాఫర్.

### గోడపత్రికను ఆవిష్కరించిన దిండిగాల రాజేందర్.



అక్షర కలం / భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి :-

తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఆధ్వర్యంలో జూన్ 23 మంగళవారం సాయంత్రం 4, గంటలకు కొత్తగూడెం క్లబ్ లో సింగరేణి పరిరక్షణ సదస్సు జరుగుతున్న సందర్భంగా బిఆర్ఎస్ శాసన సభ పక్ష ఉపనేత తన్నీరు హరీష్ రావు పాల్గొంటున్నారని ఇల్లందు ఏరియా టీబీజీకేఎస్ ఉపాధ్యక్షులు మహమ్మద్ జాఫర్ తెలిపారు. ఈ సందర్భంగా సదస్సుకు సంబంధించిన గోడపత్రికను ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర సమితి వ్యవస్థాపక సభ్యులు, మాజీ గ్రంథాలయ జిల్లా సంస్థ చైర్మన్ దిండిగాల రాజేందర్ గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సదస్సులో ఎక్స్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ,టీబిజికేస్ రాష్ట్ర నాయకులు 11 ఏరియాల లో ని యూనియన్ నాయకులు, బి ఆర్ ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, ప్రజా ప్రతినిధులు, సింగరేణి కార్యకర్తలు, ఉద్యోగులు, హాజరయ్యే ఈ సదస్సును జయప్రదం చేయాలని టీబిజి కేఎస్ ఇల్లందు ఏరియా ఉపాధ్యక్షులు జాఫర్ హుస్సేన్ తెలిపారు. ఈ కార్యక్రమంలోటీ బి జి కే ఎస్ డిప్యూటీ జనరల్ సెక్రటరీ ఎస్. రంగనాథ్,పట్టణ పార్టీ మాజీ ఉపాధ్యక్షులు అబ్దుల్ నబీ, ఉపేందర్ రావ్, రామ్ లాల్ శివ ,ఇమ్రాన్ ,కిషన్ పాల్గొన్నారు.

## తెలంగాణలో 6 రోజులు పాటు వర్షాలు...

అక్షర కలం/పినపాక.

తెలంగాణలో ఒకవైపు భానుడి భగభగలు, మరోవైపు వరుణుడి పలకరింపులతో రాష్ట్రవ్యాప్తంగా భిన్నమైన వాతావరణ పరిస్థితులు నెలకొన్నాయి. తాజాగా,రాష్ట్రానికి రెయిన్ అలర్ట్ జారీ అయింది. నేటి నుంచి ఈనెల 27వ తేదీ వరకు రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ఉరుములు,మెరుపులతో కూడిన భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. నైరుతి రుతుపవనాల గమనం, స్థానిక వాతావరణ మార్పుల నేపథ్యంలో ప్రజలు,రైతులు అప్రమత్తంగా ఉండాలని నిపుణులు సూచిస్తు న్నారు. ప్రస్తుతం ఉత్తర ఛత్తీస్‌గఢ్ ప్రాంతం నుంచి తెలంగాణ మీదుగా ఒక బలమైన ద్రోణి కొనసాగుతోందని చెప్పారు. దీనికి తోడు రాయలసీమ, దాని పరిసర ప్రాంతాలపై ఉపరితల ఆవర్తనం కేంద్రీకృతమై ఉందన్నారు. ఈ రెండు వాతావరణ వ్యవస్థల ఉమ్మడి ప్రభావం వల్ల బంగాళా ఖాతం నుంచి వస్తున్న తేమతో కూడిన గాలులు రాష్ట్రవ్యాప్తంగా విస్తరిస్తున్నాయన్నారు.

## అక్రమంగా మొరం తరలిస్తున్న టిప్పర్ పట్టివేత:

- ధన్వాడ ఎం ఎస్ ఐ ఎం.డి. అబ్దుల్ కలీం

(అక్షర కలం, నారాయణపేట జిల్లా రిపోర్టర్, జూన్,21)

ధన్వాడ మండలంలో మణిపూర్ తండా నుండి ధన్వాడకు అక్రమంగా అర్ధరాత్రి మొరం మట్టి తరలిస్తున్న టిప్పర్ ను టాస్క్ ఫోర్స్, ధన్వాడ పోలీసులు పట్టుకొని పోలీస్ స్టేషన్కు తరలించి విచారించగా టిప్పర్ ఓనర్ నాగరాజు గున్ముకుల గ్రామానికి చెందిన వ్యక్తిగా గుర్తించి అతని పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎం ఎస్ ఐ, ఎం.డి అబ్దుల్ కలీం తెలిపారు.




Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955